నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ రీజియన్
సోమవారం | డిసెంబర్ 25,2023 | www.navatelangana.com

## ఘనంగా సమ్మక్క సారలమ్మలకు ప్రత్యేక పూజలు

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

ఆలేరు పట్టణ శివారులోని చిన్న మేడారం శ్రీసమ్మక్క సారలమ్మల ప్రత్యేక పూజలు ఆదివారం, సమ్మక్క సారలమ్మల వేచర్ మేనేజింగ్ డైరెక్టర్ సబితారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. రాష్ట్రంలోని వరంగల్, అనుమకొండ, హైదరాబాద్‌తో పాటు వివిధ పట్టణాల నుండి భక్తులు అమ్మవార్లకు వడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాలు సమర్పించారు. పసుపు,కుంకుమ అమ్మవాళ్లకు అప్పచెప్పి గుగ్గిలం మైసాచి ఊదు వేసి దీపారాధన చేశారు.



## ఎమ్మెల్యేను కలిసిన ఎంపీటీసీ

**నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని దండు మల్కాపురం ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాసరావు ఆదివారం కలిసి ఘనంగా శాలువాతో సన్మానం చేశారు.దండు మల్కాపురం గ్రామంపై నుంచి హైదరాబాదుకు నల్లగొండకు బస్సులు నడపాలని ఎమ్మెల్యేకు కోరారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అసలైన లబ్ధిదారులకు గుర్తించి పంపిణీ చేయాలని ఎమ్మెల్యేను గ్రామంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ చిట్టెంపల్లి జంగయ్య,కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సుక్క కృష్ణ,ఎలువర్తి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇప్పటివరకు ఒక లెక్క.. ఇక నుండి ఒక లెక్క

- విజయోత్సవ ర్యాలీలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**నవతెలంగాణ-బొమ్మలరామారం**

కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన తర్వాత మొదటిసారిగా బొమ్మలరామారం మండల కేంద్రానికి విచ్చేసిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఆదివారం కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీకి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు.చీకటిమామిడి నుండి అడుగడుగునా



పూలతో జననీరాజనం పలికారు.బొమ్మలరామారం మండల కేంద్రంలో ఎక్కడ చూసినా కాంగ్రెస్ జెండాలతో వాహనాలు కిక్కిరిచిపోయాయి.ఆయన వెంట ప్రజలు జనసందోహంతో రోడ్డులో బారులు తీరారు. యువత, నాయకులు, కార్యకర్తలు,ఐలయ్య అభిమానులు బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఓం శివఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఆత్మీయసన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ బొమ్మలరామారం మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నన్ను అఖండ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు,పార్టీ శ్రేణులకు పేరుపేరునా రుణపడి ఉంటాను. మండలంలో కొన్ని దుష్ట శక్తులు అనేక రకాలుగా ప్రజలను ప్రలోభాలకు గురిచేసి ఓట్లు దండుకోవాలని కుట్ర పన్నారు.కుట్రలను ఛేదించి ఆ దృష్టి శక్తులను తరిమికొట్టే విధంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రతి ఒక్కరికి పాదాభివందనాలు తెలిపారు. కాంగ్రెస్ వాటిని గెలిపించి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడ్డారని, 15 ఏండ్లుగా కాంగ్రెస్ కార్యకర్తలు ఎదుర్కొంటున్న కష్టాలు నాకు తెలుసు.. కాంగ్రెస్ కార్యకర్తలకు ఏ ఒక్క ప్రభుత్వ పథకం రాకుండా చేసిన బీఆర్ఎస్ నాయకుల కుట్రలు తెలుసు. ఇక రోజులు మారాయి.. ఇప్పుడు వరకు ఒక లెక్క ఇప్పుడు నుండి ఒక లెక్క.. పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు.ప్రభుత్వ నిధులతో పాటు తన సొంత నిధుల ద్వారా మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటానని అన్నారు. వచ్చే ఎంపీ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలంతా సముష్టిగా కృషి చేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.మండలంలో 5000 పైన మెజార్టీని ఇచ్చి ఆశీర్వదించిన మండల ప్రజలకు రుణపడి ఉంటాననితెలిపారు. ప్రతిరోజు కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. పార్టీలకు అతీతంగా తన విజయానికి కృషి చేసిన నాయకులకు ప్రింట్ఎలక్ట్రానిక్, మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కాల్వలు, రోడ్లు పూర్తిచేయాలని వినతి

**నవతెలంగాణ-రామన్నపేట**



రామన్నపేట మండలంలో అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సాగునీటి కాలువలైన ధర్మారెడ్డి పల్లి, పిలాయిపల్లి కాలువలను పూర్తి చేయాలని, మండలము నుండి వివిధ గ్రామాలకు వెళ్లే రోడ్లన్నీ శిథిలావస్థకు చరడంతో ఆ లింక్ రోడ్లన్నిటిని సత్వరమే పునర్‌నిర్మించాలని, మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి స్థాయి పెంచి నూతన భవనాన్ని నిర్మించి డాక్టర్లు సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ టీడీపీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేముల వీరేశంను ఆయన స్వగృహంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహ, నకిరేకల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ యాతకుల అంజయ్య రైతుసంఘం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని సమస్యలు ధర్మారెడ్డిపల్లి కాల్వ, పిలాయిపల్లి కాలువ, రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రి భవనం శిథిలావస్థకు చేరిన విషయంలో నూతన భవనం, 23 మంది డాక్టర్లు ఉండాల్సిన చోట కేవలం 4 గురు డాక్టర్లతో ఆసుపత్రి నడిపిస్తున్న విషయంలో మిగతా డాక్టర్లను రప్పించు విషయం గూర్చి, వెలిమినేడు నుండి సిరిపురం మీదుగా తుమ్మలగూడెం వరకు బీటీ రోడ్డు, పెద్దకాపర్తి నుండి సిరిపురం వరకు బీటీ రోడ్డు, 2003 లో గుండ్రాంపల్లి నుండి సుంకనపల్లి వయ బొల్లెపల్లి వరకు ఉన్న బీటీరోడ్డు కంకరతెలి శిథిలావస్థకు చేరినందున రోడ్డు నిర్మించి, బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. గత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా చేనేత సహకార సంఘాలను పదేండ్లుగా ఎన్నికలు పెట్టకుండా సంఘాల మనుగడకు ముప్పుతెచ్చి సంఘాలు మూతపడే స్థితికి తెచ్చిందని ఆరోపించారు.స్పందించిన ఎమ్మెల్యే అన్ని పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో భువనగిరి పార్లమెంట్ కార్యదర్శి నక్కా రాంభానేష్, రామన్నపేట టీడీపీ మండల అధ్యక్షులు నీల యాదయ్య, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి గణేష్, టిడిపి తెలుగుయువత అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్, నాయకులు అప్పం రామేశ్వరం, సిరిగిరెడ్డి నర్సింహారెడ్డి, పోచబోయిన నరసింహ, పోచబోయిన మల్లేశం, కర్రె మల్లేష్, తాటిపాముల రాజు, కురుమ మహేందర్, బత్తుల సత్యం, నీల నరేష్, నీల హరిబాబు, జవ్వాజి కిశోర్, గుణ్ణం అంజయ్య, కునూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ క్లబ్‌ను రాజకీయ సంస్థగా మార్చింది బీఆర్ఎస్సే

- ఆరేండ్లుగా ఆడిటోరియం కిరాయి ఎవరి జేబుల్లోకి వెళ్ళింది..!

**నవతెలంగాణ-సూర్యాపేట**



2017 సంవత్సరం నుంచి 2023 వరకు పబ్లిక్ క్లబ్ వ్యవహారాలలో బీఆర్ఎస్ నాయకుల జోక్యం పెరిగి క్లబ్ లో పంచాయితీలు, సెటిల్‌మెంట్‌లు చేసి క్లబ్‌ను రాజకీయ సంస్థగా మార్చారని క్లబ్ సీనియర్ సభ్యులు నూకల సుదర్శన్ రెడ్డి,ఫరిదోద్దీన్, శనగాని రాంబాబు,అబ్దుల్ రహీం, బైరు శైలేందర్‌గౌడ్ ఆరోపించారు. ఆదివారం స్థానిక పబ్లిక్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు.పబ్లిక్ క్లబ్‌లో కొప్పుల వేణారెడ్డి,కట్కూరి గన్నారెడ్డి సెక్రెటరీలుగా పనిచేసిన సమయంలో క్లబ్ ఆవరణలో దుకాణాల సముదాయం, జిమ్ సెంటర్ ఏర్పాటు చేశారన్నారు.రూ.40 లక్షల వ్యయంతో ఆధునిక ఇండోర్ ఉడెన్ షటిల్ కోర్ట్ చేశారని వివరించారు.క్లబ్ సెక్రెటరీగా వున్న మీపై పోలీసు స్టేషను నందు కేసు నమోదైందని వాస్తవం కాదా అని పెద్దిరెడ్డి గణేష్‌ను ప్రశ్నించారు.క్లబ్‌లో ఏసీ రూంలో సభ్యులకు ప్రవేశం లేకుండా చేశారని దుయ్యబట్టారు. మీ పాలనలో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. 2022 సంవత్సరంలో పోలీసులతో నిర్బంధం చేసి కార్యదర్శిని కమిటీని ఎన్నుకున్నారని ధ్వజమెత్తారు. గతంలో క్లబ్‌కు ఎప్పుడైనా పోలీసులు వచ్చారా అని ప్రశ్నించారు. పెద్దిరెడ్డి గణేష్ సెక్రెటరీగా వచ్చిన తరువాత లోకల్‌ఫండ్స్ ఏమైనా తీసుకువచ్చారా అని సవాల్ విసిరారు. కేవలం వేణారెడ్డి, గన్నారెడ్డి హయంలో జరిగిన అభివృద్ధి తప్ప మీరు అభివృద్ధి ఏమైనా చేసి ఉంటే నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.క్లబ్ నిధులను అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా బ్యాంకుల నుంచి విత్ డ్రా చేశారని ఆరోపించారు. ఆడిటోరియం కిరాయి ప్రతి సంవత్సరానికి రూ.5.50 లక్షలు ఉందన్నారు.ఈ లెక్కన 33 లక్షల రూపాయలు ఎటుపోయాయో లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గతంలో క్లబ్ కార్యదర్శిగా కొప్పుల వేణారెడ్డి ఉన్నప్పుడు బ్యాంక్‌లో నిల్వ ఉన్న 45 లక్షల రూపాయలు బ్యాంక్ అధికారులపై అధికార బలం ఉపయోగించి విత్ డ్రా చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు.నిబంధనల ప్రకారం పాలకమండలి కాలపరిమితి ఏడాది మాత్రమే వుంటుందని, మీ కాల పరిమితి ముగిసినందున వెంటనే రాజీనామా చేయాలని కోరారు.రాజీనామా చేసి ఆదాయ, వ్యయాలను క్లబ్ సభ్యులకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కమిటీ అక్రమాలపై విచారణ జరపాలని, నూతన కమిటీని ఎన్నుకోవాలని కోరుతూ 120 మంది సభ్యుల సంతకాలతో ఆర్డీఓకు వినతిపత్రం ఇచ్చామని తెలిపారు.ఈ సమావేశంలో అంజద్అలీ, ఎల్గూరి చంటిబాబు,పిండిగ విజయ్‌కుమార్, గవ్వ కృష్ణారెడ్డి,కుమ్మరికుంట్ల లింగయ్య, ఖమ్రుద్దీన్,రుద్రంగి రవి, నాగుల వాసు, యలగందుల సాయినేత, కుందమళ్ల శేఖర్, రావర్తి శ్రీనివాస్,ఆలేటి శ్రీనివాస్, సాజిద్, గుణగంటి సైదులు,ఎల్గూరి రవి,చికూరి అశోక్,నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్యకు ఉప్పల్ కురుమ కులస్తుల సన్మానం



**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

హైదరాబాద్ ఉప్పల్‌లోని బీరప్ప ఆలయ ప్రాంగణంలో ఉప్పల్ కురుమ కులస్తులు శనివారం రాత్రి ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని, ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించడంతో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య గారికి కురుమ కులస్తులు ఘనంగా సన్మానించారు.ముందుగా బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సమావేశంలో పాల్గొని కురుమకులంలో ఉన్న డాక్టర్లను బీర్ల ఐలయ్య చేతుల మీదుగా సన్మానం చేశారు.ఈసందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో ప్రజలందరు, కురుమ కులస్తులు, ఇతర కులస్తులంతా ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆలేరు నియోజకవర్గంలో సేవకుడిగా పని చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు.కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఉప్పల్ కురుమ కులస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కథ నడుస్తున్న చరిత్రకు ప్రతిబింబం



- సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ

**నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్**

కథ నడుస్తున్న చరిత్రకు ప్రతిబింబం అని, కథలు సమకాలీన సామాజిక చరిత్రను ముందు తరాలకు అందిస్తాయని ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. ఆదివారం స్థానిక నాగార్జున ప్రభుత్వ కళాశాలలో తెలంగాణ కథా సంకలనం 'దురస్తు' ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నల్లగొండ కథా పాఠశాల ఆధ్వర్యంలో డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అశోక్ తేజ మాట్లాడుతూ తెలంగాణ కథా రచయితలు ఆత్మగౌరవంతో తమ కథలను ప్రకటిస్తుండడం హర్షణీయమన్నారు. ముఖ్య అతిథి మేరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ తెలుగు కథకు పుట్టినిల్లు నల్లగొండ అని, తదనంతర కాలంలో ఈ నేలపై తెలుగు కథ గొప్పగా వికసించిందన్నారు. డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ నేల నుండి ఎన్నో గొప్ప కథలు వచ్చాయన్నారు. పగడాల నాగేందర్ మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా తెలంగాణ కథను తమ సంపాదకత్వంలో వెలుగులోకి తెస్తున్న సంగిశెట్టి శ్రీనివాస్, వెల్దండి శ్రీధర్ లను అభినందించారు. పెరుమాళ్ళ ఆనంద్ మాట్లాడుతూ నల్లగొండ కథా పాఠశాల ద్వారా ఇంతటి ప్రతిష్టాత్మకమైన గ్రంథం ఆవిష్కరణ జరుగుతుండడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాగర్ల సత్తయ్య, డాక్టర్ బెల్లి యాదయ్య, భూతం ముత్యాలు, డాక్టర్ ఉప్పల పద్మ, మునాస్ వెంకట్, అంబటి వెంకన్న, హనీఫ్, చందు తులసి, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, సైబాబా విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, పుప్పాల కృష్ణమూర్తి, అలుగుబెల్లి రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీనివాసరావు కుటుంబానికి పరామర్శ

**నవతెలంగాణ-నకిరేకల్**

క్లబ్ మెంబర్, ఉపాధ్యాయుడు బిచినేపల్లి శ్రీనివాసరావు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను ఆదివారం నకిరేకల్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అందెం వెంకటేశ్వరు, ఎన్. సూర్యచంద్రరావు, డా.యానాల మోహన్ రెడ్డి, యారాల ప్రభాకర్రెడ్డి, డా.ఆర్. వీరబ్రహ్మం, కందాళ పాపిరెడ్డి, బొల్లం శోభా కృష్ణమూర్తి, ఎస్.రాంమోహన్రావు, దామర సూర్యకుమార్, కందాళ లక్ష్మీనారాయణ రెడ్డి, గుర్రం అంతయ్య, ఎల్లపరెడ్డి యాదగిరిరెడ్డి. రేపాల సతీష్, దైద రవీందర్, బ్రహ్మ దేవర రమేష్, దేశగాని రాజశేఖర్, యానాల కృష్ణారెడ్డి, కొండ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ

**నవతెలంగాణ-నకిరేకల్**

నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన నల్ల యాదమ్మ ఇటీవల అనారోగ్యంలో మృతిచెందగా ఆదివారం ఆమె చిత్రపటానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కట్టంగూర్ మండలం పామనగుండ్ల గ్రామానికి చెందిన మంద రాములు అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు లింగారెడ్డి మృతి

**నవతెలంగాణ-మునగాల**

మండలంలోని నారాయణ గూడెం గ్రా మానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వీరం రెడ్డి లింగారెడ్డి-(73) మృతి చెందారు.ఆయన గత నెల 29 న రోడ్డు ప్రమాదంలో తీవ్రం గాయపడ్డారు. మరణవార్త తెలుసుకున్న పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి ఆదివారం భౌతికాయాన్ని సందర్శించి ఎర్రజండా కప్పి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగారెడ్డి గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేశార ని చెప్పారు. ఆయన గత మూడు దశా బ్దాలుగా మునగాల ఎల్ 33 లిఫ్ట ఇరి గేషన్ లో నీటి నిర్వాహకులుగా పనిచే శారని తెలిపారు.కాల్వ పరధిలోని రై తాంగానికి చివరి భూములకు నీరందిం చేందుకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆదర్శ రైతుగా పనిచేసి పలువు రి రైతుల మన్ననలు పొందారని చెప్పారు. ఆయన అకాల మరణం పార్టీ ప్రజా సంఘాల కు తీరనిలోటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం నారాయణగూడెం గ్రామ సర్పంచ్ గోపిరెడ్డి వెంకటరెడ్డి, మండల నాయకులు దేశి రెడ్డి స్టాలిన్ రెడ్డి, శాఖ కార్యదర్శి గోపి రెడ్డి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ సోమిరెడ్డి జమున, అన్నెం బుచ్చిరెడ్డి, మూలా వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## రాఘవాభారతి' అధ్యక్షునిగా వంగాల రమేశ్

**నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)**



మండలంలోని రాఘవపురం గ్రామలోనిరాఘవాభారతి గ్రంథాలయ అధ్యక్షుడిగా వంగాల రమేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం రాఘవాభారతి గ్రంథాలయం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రంథాలయ కమిటీ ప్రధాన కార్యదర్శిగా కాటం నరేష్, ఉపాధ్యక్షులుగా మూశం సత్యనారాయణ, వంగాల శ్రవణ్, సహాయ కార్యదర్శులుగా కలకోటి గోపయ్య చారి, కాటం మహేష్, కోశాధికారిగా బంటు తిరుమలేష్, కమిటీ సభ్యులుగా కొంపల్లి వెంకటేష్, మహ్మద్ నయీమ్, దొండ వెంకట్‌రెడ్డి, కూరెళ్ల సురేష్, సూదగాని ప్రశాంత్, మారుపాక వెంకటేష్, ఎరుకల యతీశ్వర్, మహ్మద్ సిద్ధిక్‌లనుఎన్నుకున్నారు. ఈసందర్భంగా అధ్యక్షునిగా ఎన్నికైనరమేష్ మాట్లుడుతూ మొబైల్ జనరేషన్‌లో పుస్తకాలను విద్యార్థులు, యువతకు మరింతగా చేరువ చేస్తామని తెలిపారు.. పోటీ పరీక్షలకు అవసరమైన అన్ని రకాల పుస్తకాలు, అలాగే అన్ని వయస్సుల వారికి కావాల్సిన పుస్తకాలు అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తానన్నారు.అందరూ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

**నవతెలంగాణ-నాంపల్లి**



మండలంలోని కేతేపల్లి గ్రామంలో ఆదివారం అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఆకులపల్లి నరేష్, పిల్లి సైదులు ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని రామగిరి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండి హరికృష్ణ సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని నాంపల్లి సబ్ ఇన్స్పెక్టర్ కె లచ్చిరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. హాస్పిటల్ యాజమాన్యానికి, వైద్య శిబిర నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణా అమరవీరుల ఆశయ సాధన సమితి కోరే సాయిరాం, బుశిపాక వెంకటయ్య పెరుమాండ్ల రాంబాబు, ఎడ్ల కృష్ణయ్య, అంజయ్య, రేగోజు చంద్రమౌళి, ప్రదీప్, పరమేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన కౌన్సిలర్

**నవతెలంగాణ-నకిరేకల్**



తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని హైద్రాబాద్‌లోని వారి నివాసంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, నకిరేకల్ మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉచిత మెగా హెల్త్ క్యాంపు

**నవతెలంగాణ-నకిరేకల్**



నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రివర్ నిమ్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరై హెల్త్ క్యాంపును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో శిబిరం నిర్వాహకులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేములకు సన్మానం

**నవతెలంగాణ-నకిరేకల్**

భారీ మెజార్టీతో విజయం సాధించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను ఆదివారం టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం రామన్నపేట మండలంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ యాతాకుల అంజయ్య, రాష్ట్ర కార్యదర్శి రాపోలు నర్సింహ్మా, నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి. నక్క రాంభానేష్ ముదిరాజ్, నీల యాదయ్య. నకిరేకంటి గణేష్, పోశబోయిన నర్సింహ్మా, ఫజల్ తదితరులు పాల్గొన్నారు.



2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
సోమవారం | డిసెంబర్ 25. 2023 | www.navatelangana.com

## ఫొటోవీడియో గ్రాఫర్ల ఎన్నిక

నవతెలంగాణ-మోతె

మండల ఫొటో వీడియో గ్రాఫర్ల ఎన్నిక ఆదివారం మండలకేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వేముల కృష్ణ,ప్రధాన కార్యదర్శిగా కంపాటి మురళి, కోశాధికారిగా నవీన లింగయ్య, ఉపాధ్యక్షులుగా అర్వపల్లి శేఖర్, సహాయ కార్యదర్శిగా దండవుల మధు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో శీలం హనుమంతరావు, ఎస్కే.జానిమియా, కాంపాటి జానయ్య, వనం నర్సింహారావు, వీరస్వామి, శ్రీకాంత్, రమేశ్ పాల్గొన్నారు.



## ఎంపీ టికెట్ చెవిటి వెంకన్నయాదవ్‌కు ఇవ్వాలి

నవతెలంగాణ-నాగారం

భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ టికెట్ చెవిటి వెంకన్న యాదవ్‌కే ఇవ్వాలి అని మండల యూత్ కాంగ్రెస్ నాయకులు పత్తే పురం రవి అన్నారు ఆదివారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన పాల్గొని మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుండి పార్టీ నిర్మాణము ప్రజా సమస్యల పై పోరాటం చేసిన బహుజన బిడ్డ చెవిటి వెంకన్న యాదవ్ కే ఇవ్వాలి అని అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు వెంకన్న యాదవ్ గారికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చినట్లయితే వారి గెలుపు కోసం శాయశక్తిలో పనిచేస్తామని హామీ ఇచ్చారు ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులు వనం వెంకటేశ్వర్లు సంకటి సందీప్ ఇరుగు ప్రశాంతు పొదిల నవీను ఫత్తే పురం నాగరాజు చర్లపల్లి రాజు నరేష్ కుంభం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక కొరతతో ఆగిన తుంగతుర్తి అభివృద్ధి

- పలు దశల్లో నిర్మాణంలో ఆగిన ప్రభుత్వ,ప్రయివేట్ నిర్మాణాలు
- ఆందోళనలో గృహ నిర్మాణ కార్మికులు, యజమానులు
- జిల్లాకు సాండ్‌టాక్స్ విధానం లేక ఇసుక కొరత

నవతెలంగాణ-తిరుమలగిరి

వ్యాపార, వాణిజ్యపరంగా దినదినాభివృద్ధి చెందుతున్న తుంగతుర్తి నియోజకవర్గ ప్రాంతంలో ప్రభుత్వ,ప్రయివేట్ నిర్మాణాలకు ఇసుక కొరత మూలంగా నిర్మాణ కాంట్రాక్టర్లు యాజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . ఈ ప్రాంతంలో ఇసుక కొరత మూలంగా దూర ప్రాంతాల నుండి వేలాది రూపాయలు పెట్టి ఇసుక తెప్పించలేక ఇంటి నిర్మాణాలకు మధ్యలోనే నిలిపివేస్తున్నామని పలువురు గృహ యజమానులు విచారం వ్యక్తం చేస్తున్నారు. దీని మూలంగా ఎంతోమంది దినసరి కార్మికులు ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు.గతంలో ట్రాక్టర్ల ద్వారా తరలించే ఇసుక మీద ఆధారపడి తాము ఇళ్లు నిర్మించుకున్నామని, నేడు నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా నిలిపివేయడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు తెలిపారు తాము లక్షలాది రూపాయలు పెట్టి ఇంటిని నిర్మించుకోవాలనుకున్న ఇసుక కొరత మూలంగా ఇండ్ల నిర్మాణం వాయిదా వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది అంటున్నారు.వ్యాపారపరంగా ఎంతోమంది దూర ప్రాంతాల నుండి దినదినాభివృద్ధి చెందుతున్న తిరుమలగిరి లాంటి పట్టణంలో ఇల్లు నిర్మించుకోవడానికి ముందుకు వస్తున్న అధికారుల నిర్లక్ష్యం మూలంగా స్పష్టమైన సాండ్ టాక్స్ విధానం లేని కారణంగా ఇసుకను తరలించకపోవడంతో ఇబ్బంది ఎదుర్కొంటున్నామని పేర్కొంటున్నారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం సాండ్ టాక్స్ విధానాన్ని అమలులోకి తీసుకొచ్చి గృహ నిర్మాణం కోసం వెంటనే అనుమతిచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని పలువురు గృహ నిర్మాణదారులు కోరుచున్నారు.

**సూర్యాపేట జిల్లాకు సాండ్‌టాక్స్ విధానం అమలు చేయాలి**


(ఫైల్ ఫొటో)

మిగతా జిల్లాల మాదిరిగానే సూర్యాపేట జిల్లాలో సాండ్ టాక్స్ విధానాన్ని అమలు చేయాలని ప్రజలు ట్రాక్టర్ యజమానులు కోరుకుంటున్నారు. ఈవిధానం మూలంగా ప్రభుత్వాదాయ వనరులు కూడా మెరుగుపడే అవకాశం ఉంటుంది. సాండ్ టాక్స్ విధానంతో ఇంటి నిర్మాణ యాజమానులు మన ఇసుక వాహనం అనే ప్రత్యేక యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో ఇంటి వద్దకే ఇసుకబుకింగ్ చేసుకునే సదుపాయం అందుబాటులో ఉంటుంది.సూర్యాపేట కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఈ విధానాన్ని అమలు చేయాలని పలువురు ఇంటి నిర్మాణదారులు ట్రాక్టర్ యజమానులు కోరుకుంటున్నారు.

## రైతు దినోత్సవం రోజున రైతులకు సన్మానం

నవతెలంగాణ-నేరేడుచర్ల

మాజీ ప్రధాని చరణ్ సింగ్ జయంతి సందర్భంగా జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో నేరేడుచర్ల ప్రాంత పరిధి రైతులకు ఘన సత్కారం చేశారు.లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి వెన్నెముకగా నిలిచే రైతులను సన్మానించడం క్లబ్బుకు గర్వకారణంగా పేర్కొన్నారు. జోన్ చైర్మన్ ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రైతులు లాభసాటి పంటలపై దృష్టి సారించాలని యువ రైతులు ముందుకు రావాలని పేర్కొన్నారు.డిస్టిక్ చైర్‌పర్సన్ బట్టు మధు మాట్లాడుతూ ప్రస్తుత సమాజం రైతుకు అందించాల్సిన మద్దతు గౌరవం అందించాలని కోరారు. పూర్వాధ్యక్షుడు సుంకరి క్రాంతి కుమార్ మాట్లాడుతూ కొందరు ఈ ప్రాంత యువ రైతులు మహిళల సహకారంతో నూతన పద్ధతుల్లో వ్యవసాయం చేస్తూ లాభాలు గడించడం ఆనందదాయకమన్నారు.ఈ ప్రాంతంలో కృషి విజ్ఞానకేంద్రం గడ్డిపల్లి వారి సలహాలు సూచనలు వినియోగించుకుంటూ ప్రత్యామ్నాయ పంటలు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని కోరారు. ప్రాజెక్టుల ద్వారా వచ్చే నీళ్లపైనే ఆధారపడకుండా తక్కువ నీటితో పండే పంటలపై దృష్టి సారించాలని కోరారు. రైతులు సుంకర శ్రీరామ్మూర్తి ,నామ సత్యనారాయణ ప్రసాద్ ,సిరికొండ బుచ్చయ్య, బానోతు రాజేశ్వరి ,కట్ట చంద్రరెడ్డి, కొనతం సైదిరెడ్డి, ఆర్ రవీంద్రారెడ్డి ,రావిరాల కోటయ్యలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి జిలకర రామస్వామి, ఉపాధ్యక్షులు గుండా సత్యనారాయణ, రాచకొండ శ్రీనివాసరావు, నీల శ్రీనివాస్, ఎస్.కె యూసఫ్, మాతంగి సైదులు, కల్పన, వెంకటేశ్వర్లు, మోహన్‌చంద్ర, యువ రైతులు పాల్గొన్నారు.





## క్రిస్మస్‌ను అధికారికంగా నిర్వహించిన ఘనత కేసీఆర్‌కే దక్కింది

- మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

దేశంలో క్రిస్మస్ పర్వదినాన ప్రేమవిందును ప్రారంభించిన ఘనత బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని శాసనసభ్యులు, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం రాత్రి విగ్నేశ్వర ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేసి పేద క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలోనే క్రైస్తవులకు క్రిస్మస్ పర్వదినాన బట్టలు పంపిణీ చేసి అధికారంలోకి వచ్చాక దాన్ని అధికారికంగా చేసిన ఘనత ఉద్యమ నేత కేసీఆర్‌దేనన్నారు. క్రైస్తవులంతా ప్రశాంత వాతావరణంలో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, ఆర్డీఓ వీరబ్రహ్మాచారి, జెడ్పీ సీఈఓ సురేష్,తహసీల్దార్ శ్యాంసుందర్,జెడ్పీటీసీ జీడిభిక్షం, మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్ట కిషోర్, పీస్ట్ కమిటీ అధ్యక్షులు పుల్లూరి డానియల్, సెక్రెటరీ ఎల్క ప్రభాకర్, వి.బోయాజ్, కోడూరి హేజ్ర, మామిడి ఎలీషారాజు, మీసాలగోవర్ధన్, మీసాల ప్రభుదాస్, రమేశ్‌బాబు, సైమన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు పెద్దపంగు స్వరూప, మైనార్టీ నాయకులు పూర్ణశశికాంత్, కల్లెపల్లి మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం అప్రజాస్వామిక చర్య

నవతెలంగాణ-తిరుమలగిరి

పార్లమెంట్‌లో ప్రతిపక్ష ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే 146 మంది ఎంపీలను సస్పెండ్ చేయడం ప్రజాస్వామిక చర్య అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు విమర్శించారు.ఆదివారం ఆ పార్టీ తిరుమలగిరి మండలం శాఖ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పార్లమెంట్‌లో పొగ బాంబులు వేసిన వారికి ఎంట్రీ పాసులు ఇప్పించిన బీజేపీ ఎంపీపై చర్యలు తీసుకోకుండా పార్లమెంట్‌లో ప్రధాని మోడీ,అమిత్ షా లు ప్రకటన చేయాలని ఎంట్రీ పాసులు ఇప్పించిన బీజేపీ ఎంపీపై విచారణ జరిపి శిక్షించాలని కోరారు.ప్రతిపక్ష ఎంపీలు డిమాండ్ చేస్తే ప్రతిపక్ష ఎంపీలను సభ నుండి బహిష్కరించడం హేయమైన చర్య అన్నారు.ప్రతిపక్ష ఎంపీలను సభ నుండి సస్పెండ్ చేసి ప్రజా వ్యతిరేక బిల్లులను ఆమోదింప చేసుకొని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని పేర్కొన్నారు.స్వతంత్రంగా వ్యహవరించాల్సిన సీబీఐ ఈడీ న్యాయవ్యవస్థ ఎలక్షన్ కమిషన్ లాంటి సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకునేందుకు సంఘపరివార్ వ్యక్తులతో నింపుకొని తమకు అనుకూలంగా చట్టాలను మార్చుకోవడాన్ని ఖండించారు.ఇలాంటి నియంతపాలనకు చరమగీతం పాడేందుకు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలపై ఉందని పేర్కొన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశానికి మండల కమిటీ సభ్యులు కడెం లింగయ్య అధ్యక్షత వహించగా మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, పోతురాజు వెంకటయ్య, ఎల్లంకి దామోదర్ రెడ్డి, వనం సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



## సద్దల చెర్వులో దూకి మహిళా ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-సూర్యాపేట

చెరువులో దూకిన మహిళను ప్రాణాలకు తెగించి కాపాడిన సంఘటన ఆదివారం పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారికి అనుకోని ఉన్న సద్దుల చెర్వులో విజయవాడకు చెందిన హారిక దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.ఈ సంఘటన ను చూసిన అక్కడి జనాలు కేవలం ప్రేక్షక పాత్ర వహించారే తప్ప ఆ మహిళను కాపాడే ప్రయత్నం చేయ లేదు. అదే సమయంలో అటువైపుగా వెళ్తున్న 20 వ వార్డుకు చెందిన గుండరపు నవీన్ అక్కడ ఏం జరుగుతుందో అని దగ్గరకు వెళ్లి చూశాడు. చెరువులో మునుగుతున్న మహిళను చూసిన వెంటనే అందులోకి దూకి మహిళను కాపాడాడు.ఈ సందర్భంగా అతడి ధైర్యాన్ని చూసి అక్కడి వారు నవీన్‌ను అభినందించారు.అయితే ఆ మహిళ విజయవాడకు చెందిన హారికగా గుర్తించిన పోలీసులు ఫోన్ ద్వారా బంధువులకు సమాచారం అందజేశారు. కుటుంబకలహాలే కారణంగా పోలీసులు భావిస్తున్నారు.ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-తుంగతుర్తి

క్రిస్మస్ పండుగ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ఎమ్మెల్యే మందుల సామేల్ సహచరుడు కాంగ్రెస్ జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ తన సొంత ఖర్చులతో ఎమ్మెల్యే మందుల సామేలును అత్యధిక మెజార్టీతో గెలిపించిన సందర్భంగా ఎమ్మెల్యే సూచనల మేరకు క్రిస్టియన్ కోలాట మహిళకు సుమారు రూ.3 వేల ఆర్థికసాకారంతో ఆదివారం తుంగతుర్తి మండలకేంద్రంలోని సీఎస్సీ చర్చిలో నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఓరుగంటి సత్యనారాయణ మాట్లాడుతూ... క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని సోదరీమణులకు నూతన వస్త్రాలను పంపిణీ చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యే మందల సామెల్ గెలుపులో మహిళలు ప్రముఖ పాత్ర పోషించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ సోదరీమణులు బెజ్జం దేవకర్ణ, హేమలత, మనీషా, అనుష, శ్రీలత, చంద్రమ్మ ప్రేమలత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



## బస్ షెల్టర్ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంతంలో ప్రయాణికుల ప్రాంగణం లేకపోవడంతో ఎంతోకాలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రయాణికుల ప్రాంగణ నిర్మాణం కోసం 20 లక్షల రూపాయలు మంజూరు చేయించి బస్టాండు సమీపంలోని నాగుల చెరువు వద్ద హైదరాబాద్ ప్రధాన రోడ్డు ప్రక్కన ఇదే సంవత్సరం మే మాసంలో ప్రయాణికుల ప్రాంగణం నిర్మాణం కోసం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కానీ ఇరిగేషన్ అధికారుల అనుమతులు లేవంటూ పనులు నిలిపివేయడం జరిగింది. ఇదే నాగుల చెరువు శిఖం భూమిని ఎంతోమంది ఆక్రమించి అక్రమ కట్టడాలు నిర్మించినప్పటికీ ఏ ఒక్క అధికారి అడ్డుకోక పోగా ప్రజలకు ఉపయోగపడే ప్రయాణికుల ప్రాంగణ నిర్మాణాన్ని ఇరిగేషన్ అధికారులు అడ్డుకోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇదే విషయాన్ని నాంపల్లి జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే ఆదివారం నిర్మాణ పనులు అర్ధాంతరంగా ఆగిపోయిన ప్రయాణికుల ప్రాంగణ ప్రదేశాన్ని పరిశీలించారు.



# అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలనీ సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని విక్రమ్‌భవన్‌లో సూర్యపేట నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం పార్టీ డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక అధ్యక్షతన నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి పదేండ్ల నుండి ప్రజలను మోసం చేసిందని, అనేక వాగ్దానాలు అమలు చేయకుండా, పేదలకు నివాస స్థలం కల్పించకుండా పేద ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు.పేదలందరికీ డబుల్ బెడ్ రూంలు కట్టిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన పాలకులు ఎక్కడో ఒకటి ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు.జిల్లాలో నిలువ నీడ లేని పేద ప్రజల కోసం మా పార్టీ అధ్వర్యంలో నాలుగేండ్లుగా సూర్యాపేట, నేరేడుచర్ల, కోదాడ పట్టణాలలో ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని నివాసిస్తుంటే, వాటిని గత పాలకులు,పోలీసులు, రెవెన్యూ అధికారులు తొలగించారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి భూక్యా రాంజీ, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు చంద్రకళ, జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక, కోశాధికారి జయమ్మ, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు వాజీద్, గులాంహుస్సేన్, యేశోబు, రమణ, గౌరమ్మ లక్ష్మి, వెంకటమ్మఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ సభ్యులుగా డాక్టర్ గుండగాని శ్రీనివాస్ ఎన్నిక

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ సభ్యులుగా మండల పరిధిలోని గానుగుబండ గ్రామానికి చెందిన డాక్టర్ గుండగాని శ్రీనివాస్ ఎంపికయ్యారు.ఇటీవల హైదరాబాదులో జరిగిన తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఎలక్షన్లలో హెల్త్ కేర్ రిఫార్మ్ డాక్టర్ అసోసియేషన్ ప్యానెల్ తరపున ఆయన ఎన్నికల బరిలో నిలబడ 6వేల.454 ఓట్లతో విజేతగా నిలిచాడు.తెలంగాణ మెడికల్ కౌన్సిల్లో ఎంబిబిఎస్ పూర్తి చేసిన డాక్టర్లు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకుంటారు.కౌన్సిల్ ఎన్నికల్లో వీళ్లు ఓట్లు వేస్తారు. మొత్తంగా 25 మంది సభ్యులు మెడికల్ కౌన్సిల్ లో సభ్యులుగా ఉండగా వీరిలో 12 మందిని ప్రభుత్వం నామినేటెడ్ చేయగా 14 మంది సభ్యులకు ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికల్లో కౌన్సిల్ మెంబర్‌గా ఆయన విజయం సాధించారు.తన విజయానికి కారకులైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.తమ గ్రామానికి చెందిన గుండగాని వెంకటయ్య కుమారుడు స్టేట్ కౌన్సిల్ సభ్యుడిగా విజయం సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## చలసాని ఫౌండేషన్ సేవలు హర్షణీయం

నవతెలంగాణ-సూర్యాపేట

చలసాని ఫౌండేషన్ అధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌లు నిర్వహించడం హర్షణీయమని ఏఐసీసీ సభ్యులు, కాంగ్రెస్ యువ నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి అన్నారు. చలసాని ఫౌండేషన్ అధ్వర్యంలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఆదివారం స్థానిక పాతఎస్పీ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను టీయూడబ్ల్యూజేఐజేయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావుతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని, క్రీడలు మానసికోల్లాసానికి, ఆరోగ్యానికి దోహదపడతాయని పేర్కొన్నారు. కొన్నేండ్లుగా సూర్యాపేట పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎన్ఆర్ఐ చలసాని రాజీవ్‌కు కాంగ్రెస్ ఎల్లవేళలా మద్దతుగా నిలుస్తుందన్నారు. ఆపదలో ఉన్నవారు చలసాని ఫౌండేషన్ ను సంప్రదించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, నాయకులు శనగాని రాంబాబుగౌడ్, రెబల్ శ్రీను, గవ్వ క్రిష్ణారెడ్డి, జైపాల్‌రెడ్డి, చలసాని ఫౌండేషన్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## పూర్వవిద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

నవతెలంగాణ-చిలుకూరు

32 సంవత్సరాల క్రితం విడిపోయి నేడు కలుసుకోవడం తీపి గుర్తులు అని స్వతంత్ర సమరయోధులు సిపిఐ సీనియర్ నాయకులు దొడ్డ నారాయణరావు అన్నారు . 1986 నుండి 91 వరకు చదువుకున్న విద్యార్థిని విద్యార్థుల పూర్వ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపుగా 32 సంవత్సరాల క్రితం తెలిసి తెలవని వయసులో చదువుకొని విడిపోయి నేడు కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం అర్శించదగ్గ విషయం అన్నారు చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత సహాయం చేయాలనే దృకృథంతో జడ్పీ హెచ్ ఎస్ హైస్కూల్ పాఠశాలకు ఇన్వర్టర్ బహూకరించడం అర్శించదగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## చెరువులో పడి వ్యక్తి ఎద్దు మృతి

నవతెలంగాణ-మోతె

చెరువులో పడి వ్యక్తి ఎద్దు మృతి చెందిన సంఘటన మండలపరిధిలోని విభాలపురం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది.పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్రం వెంకటరెడ్డి పొలంలో నాటు వేస్తుండగా మైనంపాటి ప్రతాపరెడ్డి కూలీకి వెళ్లాడు.అతను వెంకట్‌రెడ్డి ఎడ్ల బండి సాయంతోని నారు తరలించాడు.చివరకు ఇంటికిపోయే ముందు ఎడ్లు కడగడానికి సమీపంలోని చెరువులోకి వెళ్లాడు.బండి సహా ఎడ్లు గోయిలోకి వెళ్లారు. మైనంపాటి ప్రతాపరెడ్డి (68 )తో పాటు ఎద్దు కూడా మృతి చెందింది.మరో ఎద్దు తప్పించుకొని బయటికి వచ్చింది.గుర్రం వెంకటరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తుచేస్తున్నారు.

## గ్రామపంచాయతీ కార్మికసంఘం ఎన్నిక

**మోతె :** మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం ఎన్నిక ఆదివారం నిర్వహించారు.సంఘం అధ్యక్షులుగా బొమ్మగాని వెంకటేష్,ఉపాధ్యక్షులుగా కలగాని ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా నవీన్,నాగరాజు, సలహాదారులుగా జలగం తిరుపతయ్య, తుమ్మ కొమ్మ అక్కులయ్య ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల రవిచంద్ర,వీరయ్య, పరుశరాములు, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## స్వాములకు అన్నదానం

నవతెలంగాణ-కోదాదరూరల్

పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులోగల గాలి రమేష్ నాయుడు బ్రదర్స్ సన్నిధానంలో అయ్యప్ప స్వాములకు గత 10 సంవత్సరాలుగా నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు అన్నదానం నిర్వహిస్తున్నారు. కాగా ఆదివారం దాతలు వంగవీటి లోకేష్, వంగవీటి నాగరాజులు సన్నిధానంలో స్వాములకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీతారాం సింగ్, గురు స్వామి రంగారావులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
సోమవారం డిసెంబర్ 25.2023 www.navatelangana.com

## బాలికల హాస్టల్‌లో దుప్పట్ల పంపిణీ



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట పట్టణం బీసీ కాలనీలోని ఎస్సీ బాలికల హాస్టల్ ఆదివారం, యాదగిరిగుట్ట మండలం తెలుగుదేశం అధ్యక్షుడు మచ్చ నరసింహగౌడ్ ఆధ్వర్యంలో బాలికలకు దుప్పట్లను ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ మాట్లాడుతూ మచ్చ నర్సింహగౌడ్ సేవా దృక్పథాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ రేగు బాల నర్సయ్య, యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, హాస్టల్ వార్డెన్ సోనీ, కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి భరత్‌గౌడ్, తెలుగుదేశం పట్టణ శాఖ అధ్యక్షులు చిత్తర్ల శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు బందారపు భిక్షపతిగౌడ్, ఆ పార్టీ నాయకులు శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-అడ్డగూడూరు

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం మంగమ్మగూడెంలో అభయ మల్టీ స్పెషాలిటీ ట్రస్ట్ హాస్పిటల్ ఎండి గోలి వేణురెడ్డి సొంత గ్రామ ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో సొంత గ్రామమైన మంగమ్మగూడెంలో అభయ మల్టీ స్పెషాలిటీ ట్రస్ట్ హాస్పటల్ బోడుప్పల్ వారి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించి రోగులకు ఉచిత బిపి, షుగర్, కంటి, పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోలి రాంరెడ్డి, అభయ ట్రస్ట్ కోఆర్డినేటర్ గోలి రాంరెడ్డి, జహంగీర్, కడారి రమేష్, మారిశెట్టి మల్లేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ప్రభుత్వ భూములు పంచాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంతో పాటు జిల్లావ్యాప్తంగా ఆరు మండలాల్లో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధాన్ని ఎత్తివేసి భూమిలేని పేదలందరికీ భూములను పంపిణీ చేసి, ఇంటి స్థలాలు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ కోరారు. ఆదివారం భువనగిరి మండలపరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఆపార్టీ గ్రామ శాఖ సమావేశం జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ భూములు పంచకపోగా గతంలో భూమి లేని పేదలకు ఆనాటి ప్రభుత్వాలు భూములు పంపిణీచేస్తే ఆ భూములన్నీ పేదల నుండి గుంజుకొని నానాఇబ్బందులు పెట్టారని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో ప్రభుత్వ భూములను పేదలకు పంచడానికి అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి సెంటు భూమిలేని పేదలకు భూములు పంచిన పరిస్థితి ఉన్నదని కానీ పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కరికి కూడా సెంటు భూమి గాని, ఇంటి స్థలం ఇవ్వలేదని విమర్శించారు. పైగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు మండలాల్లో గత ప్రభుత్వం భూ పంపిణీ నిషేధం విధిస్తే దానిని ఎత్తివేస్తానని చెప్పి పదేండ్లు ఈ విషయంలో ఏనాడు పట్టించుకోలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆయాంలో కోనేరు రంగారావు భూ కమిషను వేస్తే ఆ కమిటీ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములను భూమిలేని ప్రతి పేద కుటుంబానికి మూడెకరాలు ఇవ్వొచ్చని చెప్పినా ఎందుకు పాలకులు దాని అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా



తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న భూపంపిణీ నిషేధం ఎత్తివేయాలని ముత్తిరెడ్డిగూడెంలోని 259 సర్వే నెంబర్లో ఉన్న 500 ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంపిణీ చేయాలని ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని నర్సింహ్మ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండా అశోక్, కొండమడుగు నాగమణి శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ, శాఖ సభ్యులు కొండా లక్ష్మయ్య, కాసారం మల్లయ్య, కొండా హైమావతి, కూకుట్ల చొక్కాకుమారి పాల్గొన్నారు.

## సెలెక్టయిన అభ్యర్థులను ట్రైనింగ్‌కు పిలవాలని వినతి



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

మునుగోడు నియోజక వర్గంలోని తెలంగాణ రాష్ట్ర కాని స్టేబుల్ ఉద్యోగాలకు సెలెక్ట్ అయిన అభ్యర్థులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఆదివారం క్యాంప్ ఆఫీసులో కలిశారు. తెలంగాణ రాష్ట్ర కానిసే ్టబుల్-2022 కు ఎంపికై మెడికల్ టెస్టులు నిర్వహించి ట్రైనింగ్‌కు పిలవాలని ఆదివారం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అభ్యర్థులకు ట్రైనింగ్‌కు పిలవకుండా మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రాష్ట్రవ్యాప్తంగా 16,000 మంది కానిస్టేబుల్ అభ్యర్థులకు మెడికల్ టెస్ట్ నిర్వహించి ట్రైనింగు పిలిచే విధంగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సమన్యాయం జరుగుతుందని రాజగోపాల్ రెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు వాంకుడోతు సంతోష్‌కుమార్, కట్ట ఉదయ్‌కుమార్, మాంద్ర శివకృష్ణ, గంగాపురం శ్రీకాంత్, కర్తాల వినయ్‌కుమార్, తూరిప్పింటి మహేష్, చింతకింది శ్రీకాంత్, బోయ రాజు, ఎర్ర నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన మహిళ మృతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



అదృశ్యమైన మహిళ మృతి చెందిన సంఘటన మండలపరిధిలోని రెడ్డినాయక్ తండాలో ఆదివారం వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రెడ్డినాయక్‌తండా గ్రామానికి చెందిన భూక్యా శారద (25) డిసెంబర్ 8వ తేదీన చోటు చేసుకోగా, ఆ మహిళ అదే గ్రామ శివారులో ఒక మామిడి తోటలో ఒక చెట్టుకు ఉరేసుకుని వేలాడుతున్నట్లు తెలిపారు. వివరాలను పరిశీలిస్తే డిసెంబర్ 8వ తేదీన ఉదయం 10 గంటలకు హాస్పిటల్ కి వెళ్ళి వస్తానని తన కొడుకుతో చెప్పి ఇంటి నుండి బయలుదేరి వెళ్ళిన భువనగిరి మండలం రెడ్డి నాయక్ తండా గ్రామానికి చెందిన భూక్యా శారద, డిసెంబర్ 16న తుర్కపల్లి మండలం బద్దుతండా గ్రామానికి చెందిన మృతురాలి సొంత అన్న గూగులోతు లచ్చిరాం పిర్యాధు నిమిత్తం భువనగిరి రూరల్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. మృతురాలి భర్త నరేశ్ ను అడుగగా అతని భార్య ఆమె తల్లిగారింటికే వెళ్లిపోతానని చెప్పిందని, ఆమె అక్కడికే వెళ్లిపోయింది అనుకున్నాని, కానీ డిసెంబర్ 15న గూగులోతు లచ్చిరాం అతని సోదరి శారద ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుందని నరేశ్ కి ఫోన్ చేసి ఆరా చేయగా అప్పుడు ఆమె తప్పిపోయినట్లుగా వారు గ్రహించి పోలీసులను ఆశ్రయించారు. ఆదివారం అనగా ఆమె అదృశ్యమై 16 రోజులు అయిన తర్వాత ఈ రోజు రేడ్డినాయక్ తండాలో గల అట్టి తోటలో దుర్వాసన వస్తున్నట్లు స్థానికులు గమనించి వెళ్ళి చూడగా భూక్యా శారద ఒక మామిడి చెట్టుకు ఉరేసుకొని వేలడుతున్నట్లు ఉండటం చూసి పోలీసులకు చెప్పడంతో మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు భువనగిరి రూరల్ ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

## భిక్షపతి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)



మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఉగ్గే బిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబసభ్యులు మూడేండ్లుగా పడుతున్న ఇబ్బందులను గల్లీ యువకులు వాట్సాప్ మెసేజ్‌లో పొందుపరచగా సహచర గల్లీ వాసులు, గ్రామ ప్రజలు అందించిన125 కేజీల బియ్యం, 15 కేజీ నూనె, రూ.4వేలు నిత్యావసర వస్తువులతో పాటు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా వచ్చిన 65 వేల రూపాయలను స్థానిక సర్పంచ్ జన్నాయికోడే నగేష్ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రా రెడ్డి ల ద్వారా బిక్షపతి కుటుంబానికి ఆదివారం అందజేశారు ఈ కార్యక్రమంలో దొంతర బోయిన భాస్కర్ దంతూరి సత్తయ్య, నంగునూరి రమేశ్, చెరుకు మల్లేశం,ఉగ్గే నరేష్, శిగ మల్లేశం, యాస గోవర్ధన్‌రెడ్డి,కల్వల నరేష్,ఎలబోయిన మత్స్యగిరి,పైళ్ళ సత్తి రెడ్డి, నాతి వినయ్, మద్దెల మల్లేశం, నంగునూరి శివ, సింగిరెడ్డి మనోహర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ నుంచి యాదగిరిగుట్టకు పాదయాత్ర

నవతెలంగాణ-భువనగిరిరూరల్




కాంగ్రెస్ షాద్‌నగర్ శాసన సభ్యులుగా ఈర్లపాటి శంకర్ ఎన్నికైన సందర్భంగా కార్యకర్తలు షాద్‌నగర్ నుండి యాదగిరి గుట్ట లక్ష్మీనరసిం హస్వామి మొక్కు చెల్లించు కోవడం కొరకు పాదయాత్రగా బయల్దేరారు. వారికి భువనగి రిలో కాంగ్రెస్ జిల్లా నాయకులు రఘుబాబు ఆధ్వర్యంలో వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గుమ్మడెల్లి రమేష్, శివ లు పాల్గొన్నారు.

## మహిళా పూజారులకు పట్టు వస్త్రాలు పంపిణీ



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరు ఆదివారం పెద్ద కందుకూరు గ్రామ సర్పంచ్ భీమగానిరాములు మాధవి దంపతులు శ్రీనిమ్మగుండ్ల ఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవంలో పూజలు నిర్వహించారు.సుమారు 30 మంది శాలివాహన మహిళా పూజారులకు పట్టు వస్త్రాలను పంపిణీ చేశారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు పీవీ శ్యాంసుందర్‌రావు అన్నారు.ఆలేరు మున్సిపల్ కేంద్రం 7వ వార్డు సిల్క్‌నగర్‌లో పీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పీఎం విశ్వకర్మ యోజన పథకం ఉచిత నమోదు కార్యక్రమాన్ని పీవీ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు బీజేవైఎం పట్టణ అధ్యక్షులు పేరపు ఆనంద్, కత్తుల భాను, శ్రీధర్‌చారి, కందుకూరి శరత్ ,ఆలేటి శ్రీకాంత్, సతీష్, మహేష్, శివకృష్ణ, రవీందర్,ఉదయ్, భరత్ తదితరులు మహిళలు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండలంలోని మొగిలిపాకకు చెందిన షేక్ మౌలాన్‌బీ ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందడంతో అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు ముద్దసాని కిరణ్‌రెడ్డి ఆదివారం వారిని పరామర్శించి వారికి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో జక్కులశంకరయ్య,భిక్షపతి, మొగిలిపాక రమేష్, సత్యరాములు,భిక్షపతి, షేక్‌మదార్ తదితరులు పాల్గొన్నారు.

## బిల్ కలెక్టర్స్, కారోబార్ సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మోటకొండూర్ మండలమ్ గ్రామపంచాయతీ కరోబార్స్ అండ్ బిల్ కలెక్టర్స్ స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కారోబార్స్, బిల్ కలెక్టర్స్ గ్రామపంచాయతీ సిబ్బంది యొక్క సమస్యలను పరిష్కరించాలని రిప్రజెంటేషన్ వినతిపత్రం అందజేశారు.ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీలు, కారోబార్లు పాల్గొన్నారు.

## స్వామి వారి ధూపదీప నైవేద్యంకు రూ.11,111 విరాళం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం రఘునాథపురం కోరికలుతీర్చే శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారికి ఆదివారం శ్రీ స్వామివారి ధూపదీప నైవేద్యంకు డిపాజిట్‌కు రూ. 11,111 రఘునాథపురం వాసులు వీరబత్తిని రామచంద్రం లక్ష్మీ, కుమారుడు వీరబత్తిని విజయ్‌కుమార్ జ్ఞానేశ్వరి దంపతులు వారి మాతృమూర్తి వీరబత్తిని లక్ష్మి అమ్మ చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యుల భక్తుల సమక్షంలో దేవస్థానం వైస్ చైర్మెన్ రాచకొండ స్వామికి అందజేశారు.ఆలయ అర్చకులు శ్రీసాయికిరణ్ ఆచార్యులు, యాదగిరి ఆచార్యులు, విజయ్ కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వచనం చేశారు. తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ వైస్‌చైర్మెన్ వారిని శ్రీ స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైస్‌చైర్మెన్ రాచకొండ స్వామి, కమిటీ సభ్యులు భోగా లక్ష్మీనారాయణ, బొడ్డుల వెంకటేశం, సామల భాస్కర్, వల్లకాటి బాబురావు, బిజ్జాల ఆంజనేయులు, చింతపండు శ్రీధర్ రావు, కటకం శ్రీనివాస్, సంతోష్ చేన్న బాల సిద్దులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మనుషులు మార్పుకోసం, విలువలకోసం జీవించాలి

- ప్రొఫెసర్ హరగోపాల్

నవతెలంగాణ-భువనగిరి

మనుషులు మార్పు కోసం, విలువల కోసం జీవించాలని ప్రొఫెసర్ హరగోపాల్ తెలిపారు.ఆదివారం భువనగిరిలో స్వాతంత్ర్యో సమరయోధులు, తెలంగాణ సాయుధ రైతాంగ విప్లవ పోరాట యోధులు జైని మల్లయ్య ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని జరిగిన సభలో జైనిమల్లయ్య చిత్రపటానికి ఆయన పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు.'దేశలౌకిక ప్రజాస్వామ్యం విలువలు- సవాళ్లు'అనే అంశంపై ఆయన మాట్లాడారు. నిరంతరం లౌకిక ప్రజాస్వామిక విలువల ప్రతినిధిగా గుప్తా జీవితాని గుర్తుంచుకోవాలని కొనియాడారు. పేదరికం ఆకలి, అసమానతలు, ఉన్నంతకాలం మతం వారిని ఇబ్బందుల గురించి చూస్తూనే ఉంటుందన్నారు.మతం మనిషికి స్వాలంబన చేకూర్చాలే కానీ విద్వేషం సృష్టించొద్దన్నారు.మనుషులందరికి భిన్న మత విశ్వాసాలు ఉన్న వారందర్ని సమానంగా గౌరవించాలన్నారు.అదే లౌకిక వాదన భావన అన్నారు.ప్రత్యేకంగా మైనార్టీ మతస్తులను ప్రత్యేక శ్రద్ధతో రక్షణగా నిలవడం లౌకికవాదానికి పునాది అని తెలిపారు. ఒకానొక దశలో మనిషి మతం ఆలంబనే కానీ అవరోధం కారాదని తెలిపారు. ప్రస్తుతం దేశంలో కొన్ని రాజకీయ పార్టీలు రాజ్యాంగ స్ఫూర్తిగా విరుద్ధంగా మత విద్వేషాలను రెచ్చగొడుతూ ఎన్నికల్లో ప్రయోజనాలను పొందుతున్నాయన్నారు.దేశాభివృద్ధికి మత విద్వేషాలు అడ్డుగా ఉన్నాయన్నారు.మాజీ శాసనసభ్యులు కొమ్మిడి నర్సింహారెడ్డి మాట్లాడుతూ జేట్కనిమల్లయ్య జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమన్నారు.నేటి సమాజంలో యువకులు మతం, కులం పేరిట పక్కదారి పట్టొద్దన్నారు. భారత రాజ్యాంగం పట్ల కట్టుబడి ముందుకు పోవాలన్నారు. ప్రజాసంఘాల నాయకులు బట్టు




రామచంద్రయ్య పోత్నక్ ప్రమోద్‌కుమార్, కొలుపుల అమరేందర్, ఎస్ .భాస్కర్, కోడారి వెంకటేష్, శ్రీనివాస్, కళ్యాణ్ మాట్లాడారు.జిల్లాలో జైనిమల్లయ్య ప్రతి ప్రజా సమస్యలపై స్పందించే వారన్నారు. మతసామరస్యానికి పెద్దపీట వేసేవారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ హమీద్‌భాషా అధ్యక్షతన నిర్వహించగా జి.శ్రీనివాసచార్యులు, జైనిరమేష్‌తో పాటు కుటుంబ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భగవద్గీత శ్లోకాల పోటీలు

నవతెలంగాణ-రాజాపేట

మండల కేంద్రంలో శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నిర్వహించిన భగవద్గీత శ్లోకాల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి గెలుపొందిన విద్యార్థులకు రిటైర్డ్ ఎంఈఓ, రాజపేట మండల సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు బల్ల దామోదర్ బహుమతులు అందజేశారు.మొదటగా ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పోటీల గురించి వివరిస్తూ ప్రత్యేక పూజలు చేసి విద్యార్థులను ఆశీర్వదించారు. పోటీలలో పాల్గొని శ్లోకాలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆరుగురు విద్యార్థులను జడ్జీలు అయిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాపోలు రామచంద్రారెడ్డి, బిర్రు సుదర్శన్, బల్ల దామోదర్‌లు ఆరుగురు విద్యార్థులను గెలుపొందిన వారిగా ప్రకటించారు. గీతా శ్లోకాల అర్థ తాత్పర్యాలను రాపోలు రామచంద్రారెడ్డి వివరించారు. దాత బల్ల దామోదర్ విద్యార్థులను అభినందిస్తూ ప్రత్యేకంగా బహుమతులు అందజేశారు. వచ్చే ఏడాది భగవద్గీత శ్లోకాల పోటీలను కూడా నిర్వహించనున్నట్లు రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల విద్యార్థులు, ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు పాల్గొన్నారు అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

## చల్లూరు శివారులో సమ్మక్క- సారలమ్మ గద్దెల నిర్మాణం పనులు ప్రారంభం

నవతెలంగాణ-రాజపేట



రాజాపేట మండలం చల్లూరు గ్రామ సమీపంలో ఆదివారం సమ్మక్క- సారలమ్మ గద్దెల నిర్మాణం పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఏడాది ఫిబ్రవరి 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు చల్లూరు సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహించనున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకొని అమ్మవార్ల దర్శనం చేసుకోవాలని కోరారు. అందుకు అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, వార్డు సభ్యులు,గ్రామపెద్దలు, ప్రజా సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన ఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబును, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో ఘనంగా సన్మానించారు. పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మిఠాయిలు పంచారు. గ్రామీణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
సోమవారం | డిసెంబర్ 25, 2023 | www.navatelangana.com

## ఎమ్మెల్యేను కలిసిన గౌడ సంఘం నాయకులు



**నవతెలంగాణ-చిట్యాలటౌన్**

చిట్యాల గౌడ సంక్షేమ సంఘం నాయకులు ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను మర్యాద పూర్వకంగా కలిశారు. అత్యధిక మెజారిటీతో గెలుపొందడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేస్తూ శాలు వాతో సత్కరించారు. పట్టణంలోని కంఠమహేశ్వర స్వామి గుడి ప్రహరీ గోడ, గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే వీరేశంకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సంఘం పెద్దలతో పాటూ యువజన నాయకులు ఉన్నారు.

## కృష్ణవేణి పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు



**నవతెలంగాణ-నల్గొండటౌన్**

నల్గొండ పట్టణంలోని కృష్ణవేణి పాఠశాల రామగిరి బ్రాంచ్‌లో ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ మీరా శ్రీజిత్ మాట్లాడుతూ.. జీసస్ పుట్టిన రోజు కాబట్టి ప్రపంచవ్యాప్తంగ క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. చదువుతో పాట్టు క్రీడలు కూడా ముఖ్యం అని క్రీడల వల ప్రభుత్వ ఉద్యోగాలకి రిజర్వేషన్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది అభిగ్న విష్ణు, అంజయ్య, మీను, ప్రితిక, లక్ష్మి తధితరులు పాల్గొనారు.

# నేడు క్రిస్మస్ వేడుకలు

- ప్రత్యేక ప్రార్థనలకు చర్చీలు ముస్తాబు
- విద్యుద్దీపాలంకరణతో కలకల
- దైవ సందేశమివ్వనున్న పాస్టర్లు





**నవతెలంగాణ-నల్లగొండ టౌన్**

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా క్రిస్మస్ సందడి నెలకొంది. లోకరక్షకుడు ఏసు ప్రభువు జన్మదిన వేడుకలను సోమవారం జరుపుకునేందుకు క్రైస్తవులు సర్వం సిద్ధం చేశారు. జిల్లావ్యాప్తంగా క్రైస్తవ మందిరాలు, చర్చీలు, కాపరుల సంఘాల దేవాలయాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. రంగులు, విద్యుత్ దీపాల కాంతులతో ప్రార్థన మందిరాలు దేదీప్యమానంగా వెలుగొందుతున్నాయి. కొన్ని చర్చీలలో ఆదివారం అర్ధరాత్రి నుంచే ప్రార్థనలు ప్రారంభించారు.

కరుణామయుడు ఏసుక్రీస్తు జన్మదినం వచ్చేసింది. గగన వీధిలో ధ్రువతార మెరవగా లోకరక్షకుడు జన్మించెను. క్రిస్మస్ పండుగ తెచ్చెను. సోమవారం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న చర్చీల్లో క్రైస్తవులు క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థన చేయనున్నారు. పాస్టర్లు దైవ సందేశమివ్వనున్నారు. ప్రార్థనలకు చర్చీలు ముస్తాబయ్యాయి. విద్యుద్దీపాలంకరణతో కళకళలాడుతున్నాయి. క్రైస్తవులకు ఏడాదిలో ఇదే అతిపెద్ద పండుగ. క్రిస్మస్‌కు నెల రోజుల ముందు నుంచే సెమీ క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. క్రైస్ట్, మాస్ అనే పదాల కలయికే క్రిస్మస్. క్రైస్ట్ అంటే క్రీస్తు, మాస్ అంటే ఆరాధన. క్రైస్తవుల్లో ప్రొటెస్టెంట్స్, క్యాథలిక్స్ అనే వర్గాలు ఉంటాయి. ప్రొటెస్టెంట్స్ క్రిస్మస్ తెల్లవారుజామున 4 గంటల నుంచి చర్చిల్లో ప్రార్థన చేస్తారు. క్యాథలిక్స్ మాత్రం డిసెంబర్ 25 రాత్రి 11 గంటల నుంచి ఆరాధన ప్రారంభిస్తారు.

### పండుగకు ప్రాచుర్యం ఇలా..

రోమ్ సామ్రాజ్యానికి చెందిన తొలి క్రైస్తవ చక్రవర్తి కాన్స్టాంటిన్ క్రీస్తు జన్మదినాన్ని క్రిస్మస్‌గా ప్రకటించారు. అప్పటి నుంచి అక్కడ ఏటా క్రిస్మస్ సంబురాలు జరుగుతున్నాయి. తర్వాత పోప్ జూలియస్ డిసెంబర్ 25ను క్రీస్తు జన్మదినంగా అధికారికంగా ప్రకటించారు. కానీ క్రిస్మస్‌ను ప్రపంచమంతటికీ పరిచయం చేసిన ఘనత మాత్రం బ్రిటన్‌కు చెందిన సెయింట్ ఆగస్టీన్‌కే దక్కుతుంది. ఈయన రోమన్ క్యాలెండర్ ఆచరించే పాశ్చాత్య దేశాలన్నింటికీ క్రిస్మస్‌ను పరిచయం చేశారు. భారతదేశంలో మాత్రం బ్రిటీష్ సామ్రాజ్యాధిపతులు ఇక్కడ మిషనరీలు ఏర్పాటు చేయడంతోనే క్రిస్మస్ వేడుకలు ప్రాచుర్యంలోకి వచ్చాయి.

### పశువుల పాక విశిష్టత ఇదీ..

ఏసుక్రీస్తు పశువులపాకలో జన్మించిన నేపథ్యంలో ఆయన పుట్టినరోజున క్రైస్తవులు చర్చీలు, ఇళ్ల లోగిళ్లలో పశువుల పాక నమూనాలు ఏర్పాటు చేస్తారు. బాలయేసు, మరియ బొమ్మలను ఆ పాకలో ఉంచి ప్రార్థన చేస్తారు.

### స్టార్ ప్రత్యేకత ఇదీ..

నేడు విశ్వాసకుల ఇళ్లపై వెలుగుతున్న స్టార్‌కు ఎంతో ప్రాముఖ్యత ఉంది. క్రీస్తు జన్మించిన వెంటనే ఒక తార ఆకాశంలో వెలిసింది. దీంతో అంధకారంలో ఉన్న ప్రపంచంలో వెలుగులు నిండాయి. క్రైస్తవుల ఆరాధ్య బైబిల్ గ్రంథాన్ని అనుసరించి తూర్పుదేశానికి చెందిన ముగ్గురు జ్ఞానులు ఒక తోక చుక్కని పశ్చిమదిశగా కనుగొంటారు. ఆ చుక్క సరిగ్గా ఇజ్రాయేల్‌లోని బెత్లహేంలో ఉందని నిర్ధారణకు వస్తారు. మరియ పశువుల పాకలో చిన్నారికి జన్మనివ్వడాన్ని నిర్ధారిస్తారు. అప్పటి నుంచి క్రైస్తవులు తమ ఇళ్లపై ఏటా స్టార్ ఉంచుతారు.

### క్రిస్మస్ తాత శాంటాక్లాజ్..

పాశ్చాత్య దేశాల్లో క్రిస్మస్ రోజున ఎర్రని దుస్తులు, తెల్లంచు టోపి ధరించి శాంటాక్లాజ్ చిన్నారులకు బహుమతులు ఇస్తారు. ఈయన్నే మనం క్రిస్మస్ తాత అంటాం. ఈ సంప్రదాయం శతాబ్దాలుగా వస్తున్నది. క్రిస్మస్‌కు కొద్దిరోజుల ముందు నుంచే క్రైస్తవులు, పాస్టర్లు, యువతీ యువకులు వీధుల్లో క్రీస్తు పాటలు పాడుతూ ఇంటింటికీ వెళ్తారు. చర్చి తరఫున శుభాకాంక్షలు చెప్తారు. ఈ సంప్రదాయాన్నే క్వారల్స్ అని అంటున్నాం.

## తెలంగాణ రాష్ట్ర వైద్యమండలికి ఎన్నికైన నల్లగొండ వాసి



**నవతెలంగాణ-నల్లగొండ టౌన్**

తెలంగాణ రాష్ట్ర వైద్య మండలికి తొలిసారిగా నల్గొండ జిల్లా నుండి డాక్టర్ జూకూరి శ్రీకాంత్ వర్మ ఎన్నికయ్యారు. తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఎన్నిక చేసిన 13 మందిలో నల్లగొండ పట్టణానికి చెందిన శ్రీకాంత్ వర్మ ఒకరు. నల్లగొండ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ జనరల్ సర్జరీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ జూకూరి శ్రీకాంత్ వర్మ తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఎలక్షన్స్‌లో ఆదివారం భారీ మెజారిటీతో విజయం సాధించారు. తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ నందు 13 స్థానాలకు ఎన్నికల నిర్వహించగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 96 మంది డాక్టర్లు ఎన్నికల్లో పోటీ చేస్తే నల్గొండ జిల్లా నుండి డాక్టర్ శ్రీకాంత్ వర్మ భారీ మెజార్టీతో ఒక్కరే గెలవడం గమనార్హం. దాదాపు దశాబ్ద కాలం తర్వాత మొదటిసారిగా తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఎలక్షన్స్ నిర్వహించారు. భారీ మెజార్టీతో గెలుపొందిన డాక్టర్ జూకూరి శ్రీకాంత్ వర్మని నల్గొండ డాక్టర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ వర్మ మాట్లాడుతూ తన మీద నమ్మకం ఉంచి గెలిపించిన వైద్యులందరికి ధన్యవాదాలు తెలిపారు.

## పార్టీలకు అతీతంగా అభివృద్ధి

- నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి




**నవతెలంగాణ-త్రిపురారం**

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగాలన్నా పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేస్తామని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ అన్నారు. ఆదివారం మండల పరిషత్తు కార్యాలయం అనుముల పాండమ్మ అధ్వర్యంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జైవీర్ మాట్లాడుతూ రాజకీయాలు అనేవి ఎన్నికల వరకే చేయాలని గెలిచిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధికి ఎలాంటి తారతమ్యాలు చూడకూడదన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అన్ని పార్టీల నాయకులు, అధికారులు సహకారం కావాలని కోరారు. నియోజవర్గంలోని కొన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సు సదుపాయం లేదని అని ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే జైవీర్ దృష్టికి తీసుకురాగా ఆ సమస్యను విడతల వారీగా పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని సర్పంచులు తమ పదవి కాలం పెంపు విషయం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళాలని వినతి పత్రం అందించారు. అనంతరం జైవీర్‌ను సన్మానించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ భారతి, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రారెడ్డి, తహసీల్దార్ ప్రమీల, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ వర్మ ఎన్నిక పట్ల హర్షం

**నవతెలంగాణ-చిట్యాలటౌన్**

తెలంగాణ రాష్ట్ర వైద్య మండలికి జరిగిన ఎన్నికల్లో నల్లగొండ జిల్లా హాస్పిటల్‌లో జనరల్ సర్జన్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ జూకూరి శ్రీకాంత్ వర్మ సభ్యుడిగా ఎన్నిక కావడం పట్ల మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేకూరి గణేష్ మాదిగ హర్షం వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లా నుండి తొలిసారిగా ఎన్నికైన శ్రీకాంత్‌వర్మ మున్ముందు అంచలంచెలుగా మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రజలకు మరింతగా సేవలందించాలని కోరారు.

## నేడు సుశ్రుత గ్రామీణ వైద్యుల 17వ మహాసభ

- రాష్ట్ర అధ్యక్షులు పొనుగోటి హనుమంతరావు



**నవతెలంగాణ-నల్గొండ టౌన్**

సుశ్రుత గ్రామీణ వైద్యుల 17వ మహాసభ సోమవారం నల్లగొండ పట్టణంలోని బైపాస్ రోడ్ గ్రామీణ వైద్యుల సంఘం భవనంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోనుగోటి హనుమంతరావు తెలిపారు. ఆదివారం సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వార్షికోత్సవానికి రాష్ట్ర ఆర్అండ్‌బి శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరవుతున్నారని. జిల్లా అధికారులు, సంఘం రాష్ట్ర నాయకత్వం హాజరవుతున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామీణ వైద్యులందరూ ఉదయం 10 గంటలకు ప్రకాశం బజార్‌లోని పద్మశాలి భవనంకు చేరుకోవాలని కోరారు. అక్కడినుండి ర్యాలీగా బయలుదేరి ప్రకాశం బజార్ క్లాక్ టవర్ మీదిగా బైపాస్‌లో ఉన్న సభ దగ్గరకు చేరుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బొల్లేపల్లి శ్రీనివాసరాజు వ్యవస్థాపక అధ్యక్షులు డి.ఎస్.ఎన్ చారి, కార్యదర్శి పి నర్సిరెడ్డి, కోశాధికారి బ్రహ్మచారి, నసీరుద్దీన్,వనం యాదగిరి, రాజశేఖర్ రావు, కృష్ణారెడ్డి, మదనాచారి, జి నరసింహ దేవయ్య, లక్ష్మణాచారి ఏకాంబర చారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వాదించిన ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి



**నవతెలంగాణ-పెద్దవూర**

మండల పరిధిలోని బట్టుగూడెం గ్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చెన్ను లక్ష్మారెడ్డి, హరిత కుమారులు శాత్విక్ రెడ్డి, హరిప్రసాద్ రెడ్డి నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం మండలం కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్‌హాల్లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, మండలం అధ్యక్షులు పబ్బు గిరి, ఎంపిటీసి కత్తి అహల్యా ముత్యాల్ రెడ్డి, డివిఎన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కూన్ రెడ్డి వెంకట్ రెడ్డి, బసిరెడ్డిపల్లి సర్పంచ్ నరాల కొండయ్య, ఉపేందర్ రెడ్డి, పగడాల నాగరాజు, చెన్ను వెంకట్ రెడ్డి, నాగరాజు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నవతెలంగాణ-నాగార్జునసాగర్**



విద్యాసంవత్సరం1998-99లో 10వ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పైలాన్ కాలనీలోని శ్రీ వేమూరి అభిరమేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని తమకు చదువులు చెప్పిన గురువులను శాలువాలు పూలమాలలతో సన్మానించారు. గత స్మృతులు తలుచుకుంటూ ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. అంతకు ముందు తమకు చదువు చెప్పిన గురువులకు ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో గురువులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శేషు, ఉపాధ్యాయులు అహల్యలక్ష్మి, పూర్వవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**నవతెలంగాణ-నాంపల్లి**

మండలంలోని రేవెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మేకల గీత ఏడుకొండలు కూతురు తపస్విని డోలారోహన (తొట్టెల) కార్యక్రమానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, నాంపల్లి పిఏసిఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, నాంపల్లి మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతిరెడ్డి, పానగంటి వెంకన్న గౌడ్, గజ్జల శివారెడ్డి, శీలం జగన్మోహన్ రెడ్డి, గట్ల రాజ శేఖర్ రెడ్డి, పానుగంటి వెంకటయ్య, ఏరెడ్ల నారాయణరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన స్త్రీనిధి రాష్ట్ర అధ్యక్షురాలు

**నవతెలంగాణ-నాంపల్లి**

సాధారణ ఎన్నికల అనంతరం నాంపల్లి మండల కేంద్రానికి ఆదివారం మొదటిసారిగా వచ్చిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి నాంపల్లి మండల ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్త్రీ నిధి తెలంగాణ రాష్ట్రం అధ్యక్షురాలు గాలెంక ఇందిర ఎమ్మెల్యేను కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఈదశేఖర్, బిరుదోజు యాదమ్మ, వసుందర, కావేరి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షునిగా మోహన్

**నవతెలంగాణ-మాడుగులపల్లి**

మండలంలోని కేశవపురం గ్రామానికి చెందిన గనిపల్లి మోహన్ మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ మేరకు నల్గొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్, ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి సమక్షంలో ఆదివారం రోజు మోహన్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన జిల్లా మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే శ్రీ జయవీర్ రెడ్డి, జెడ్ పి టి సి పుల్లెంల సైదులు, వేణుగోపాల్ రెడ్డి లకు ధన్య వాదాలు తెలుపుతూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు.



## యాదయ్యకు నివాళులర్పించిన గంగాధర్‌రావు

**నవతెలంగాణ-నకిరేకల్**

మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన కొడదల యాదయ్య గుండెపోటుతో మృతిచెందగా ఆదివారం ఆయన మృతదేహాన్ని బీజీఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్రావు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పవన్ రెడ్డి, మంగళపల్లి ఉపసర్పంచ్ చింతల శ్రీను, బచ్చుపల్లి మునేంద్రరావు, సాయి రెడ్డి తదితరులు ఉన్నారు.

# మరో మారు బదిలీలు..

- తొలిసారిగా ఎక్సైజ్ శాఖలోను మార్పులు
- ఆరేండ్ల తర్వాత ఆబ్కారీలో

**నవతెలంగాణ-నల్లగొండటౌన్**

పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి కేంద్ర ఎన్నికల కమిషన్ తాజాగా మార్గదర్శకాలు జారీ చేసింది. ఇందులో ఎన్నికల నిర్వహణలో భాగంగా చేసే బదిలీల్లో మొదటిసారి ఆబ్కారీశాఖను చేర్చడం ప్రాధాన్యం సంతరించుకుంది. సాధారణంగా ఎన్నికల విధులతో సంబంధం ఉండే రెవెన్యూ, పురపాలక, పోలీసు తదితర ప్రభుత్వ శాఖల అధికారులనే మార్చుతుంటారు. ఇప్పుడు కొత్తగా ఆబ్కారీ అధికారులను కూడా ఇందులో చేర్చారు. ఇటీవలే శాసనసభ ఎన్నికల సందర్భంగా నల్లగొండ జిల్లాలో అనేక మంది బదిలీ అయ్యారు. వారిలో చాలామంది తిరిగి తాము పనిచేసిన ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ముఖ్యంగా పోలీసుశాఖలో పెద్దఎత్తున స్థానచలనాలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ శాఖపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. ఇప్పటికే అనేక మంది ఉన్నతాధికారులను మార్చింది. పోలీస్‌స్టేషన్ స్థాయి నుంచి ఎస్పీలు, కమిషనర్లను కూడా బదిలీ చేయాలని భావిస్తోంది. వాస్తవానికి రెండు మూడు రోజుల్లో ఎస్పీలు, డీఎస్పీలు, ఆ తర్వాత సీఐ, ఎస్సైల బదిలీలు ఉండొచ్చని భావించారు. ఈలోపే కేంద్ర ఎన్నికల కమిషన్ కూడా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఎవరెవరు ఎక్కడికి బదిలీ అవుతారన్నది ఆసక్తికరంగా మారింది. నిబంధనల మేరకు సొంత జిల్లాల్లో పనిచేస్తున్న వారిని, నాలుగేళ్ల కాలంలో వరుసగా మూడేళ్లు ఒకేచోట పనిచేస్తున్న వారిని బదిలీ చేయాల్సి ఉంటుంది.

### ఆరేళ్ల తరువాత ఆబ్కారీలో..

వాస్తవానికి ఇతర శాఖలలో రెండేళ్లకు ఒకసారి బదిలీలు జరుగుతుంటాయి. ఆబ్కారీశాఖలో మాత్రం ఆరేళ్లుగా చేపట్టలేదు. చాలామంది ఏళ్ల తరబడి ఒకే దగ్గర పనిచేస్తున్నారు. మూడేళ్లుగా ఒకే దగ్గర పనిచేస్తున్న వారిని మార్చాలన్న నిబంధన నేపథ్యంలో ఈ శాఖలో భారీ మార్పులు జరగనున్నాయి.

## కార్యకర్తలకు అండగా ఉంటా

- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



**నవతెలంగాణ-కొండమల్లెపల్లి**

బీఆర్ఎస్ పరిపాలనలో దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని నియోజకవర్గం లో ఆగిపోయినటువంటి ప్రాజెక్టు నిర్మాణ అభివృద్ధి పనులను పూర్తి చేసి నియోజకవర్గనీ అన్ని రంగాలలో అభివృద్ధి చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు అండగా ఉంటానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలోని శ్రీ వాసవి మాత కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి సన్మాన కార్యక్రమంలో పాల్గొని వారు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిపోయిందన్నారు. వీలైనంత త్వరలో డిండి నక్కల గండి ఎత్తిపోతల, పెండ్లిపాకల రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణ పనులను ముఖ్యమంత్రి రేవంత్ దృష్టికి తీసుకువెళ్లి పనులు పూర్తి చేసి నియోజకవర్గంలో ఉన్నటువంటి 1,60,000 ఎకరాలకు సాగు త్రాగునీరు అందిస్తానన్నారు. అనంతరం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి పంచమిత్ర సూపర్ మార్కెట్ను, ఓ బిర్యాని సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, నాయిని మాధవరెడ్డి, సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు, మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి సైదులు, ఆలంపల్లి రాములు, నీలం లక్ష్మయ్య, ఆయా గ్రామాల సర్పంచులు గడ్డం శ్రీరాములు, రాకేష్ నాయక్, మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్, ఉప సర్పంచ్ గంధం సురేష్, కోట్ల జగదీష్, వి. బక్కలయ్య సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉత్తమ భవిష్యత్‌కు నవోదయ పాఠశాల

**నవతెలంగాణ-పెద్దవూర**

నల్గొండ జిల్లా పెద్దవూర మండలం చలకుర్తి క్యాంపులోగల నవోదయ విద్యాలయంలో విద్యార్థుల భవిష్యత్‌కు పటిష్టమైన పునాదులు వేసేలా ఉన్నత ప్రమాణాలతో చదువులు సాగుతున్నాయని ప్రిన్సిపాల్, ఆర్. నాగభూషణం తెలిపారు. సీబీఎస్ఈ సిలబస్‌తో బోధన సాగుతుండటంతో విద్యాలయంలో చేరేందుకు విద్యార్థులు ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. 6వ తరగతిలో సీటు లభిస్తే, 12వ తరగతి (ఇంటర్మీడియెట్) వరకు ఇక్కడ ఉచితంగానే చదువుకోవచ్చని తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరం ప్రవేశాలకు నవోదయ విద్యాలయ అధికారులు సిద్ధమైనట్టు తెలిపారు. 6, 9వ తరగతులతో పాటు, ఇంటర్ మొదటి సంవత్సరంలో అర్హులైన ప్రతిభ గల విద్యార్థులకు అడ్మిషన్ కల్పించే నిమిత్తం ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరంలో 6వ తరగతి, 9వ తరగతి, వీటి భర్తీ కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విద్యాలయ ప్రవేశానికి జాతీయ స్థాయిలో పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అలాగే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు పెద్దపీట వేస్తున్నట్టు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీవర్గాలకు చెందిన విద్యార్థులకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. 6వ తరగతిలో ప్రవేశం కోసం 2024 జనవరి 10న, ఇంటర్మీడియట్‌కు ఫిబ్రవరి 10న ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించనున్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 75 శాతం, పట్టణ ప్రాంతం వారికి 25 సీట్లు కేటాయించనున్నట్టు తెలిపారు.

## బాలుర కళాశాల హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

- ఎస్ఎఫ్ఐ డిమాండ్

**నవతెలంగాణ-నల్గొండ టౌన్**

నల్లగొండ పట్టణంలో లైన్ వాడ బాలుర కళాశాల హాస్టల్ విద్యార్థి చనిపోవడానికి గల కారణాలపై విచారణ జరిపి వార్డెన్ నిర్మలను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నల్లగొండ పట్టణంలో లైన్ వాడ లో బాలుర కళాశాల బి హాస్టల్ లో విద్యార్థి చావు గల కారణాలపై విచారణ జరిపించాలని పేర్కొన్నారు. ఉన్నత చదువుల కోసం నల్లగొండ పట్టణ కేంద్రానికి వచ్చిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాలు నిలబెట్టుతారని అనుకుంటే తల్లి దండ్రులకు కడుపు కోత మిగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమయం పాలన పాటించని హాస్టల్ వార్డెన్,ఒకే హాస్టల్ వార్డెన్ కు నాలుగు హాస్టల్ లు ఇన్చార్జి ఇచ్చి వార్డెన్ ల ఆర్థిక ప్రయోజనాలు తప్ప విద్యార్థుల క్షేమం పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమ హాస్టల్ వార్డెన్లు తన ఇష్టం వచ్చినప్పుడు మాత్రమే వచ్చి పోతారని అన్నారు. జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ కుంటుపడిందని పేర్కొన్నారు. ఈ విద్యాసంవత్సరం లో ఇప్పటి వరకు ఒక్క సారి కూడా హాస్టల్ విద్యార్థుల బాగోగులు చూడని ఏ ఎస్ డబ్ల్యూ ఓ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
సోమవారం | డిసెంబర్ 25, 2023 | www.navatelangana.com

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ



**నవతెలంగాణ-కొండమల్లేపల్లి**

కొండమల్లేపల్లి మండల పరిధిలోని ఆంగోతండా గ్రామంలో ఉన్నటువంటి జీప్సీ అనాధ హాస్టల్లో ఆదివారం నిర్వహించినటువంటి అడ్వాన్స్ క్రిస్మస్ వేడుకల్లో కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి చిన్నారులతో కలిసి అడ్వాన్స్ క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి సైదులు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు ఆర్ జగన్ నాయక్ ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు ఆర్ మంగ్య నాయక్, సేవ నాయక్, ఖదీర్ ,వెంకటరెడ్డి చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## కట్టా శేఖర్‌రెడ్డికి మాతృవియోగం

**అంత్యక్రియల్లో పాల్గొన్న నాయకులు**



**నవతెలంగాణ-నల్లగొండప్రతినిధి**

నమస్తే తెలంగాణ పత్రిక పూర్వపు ఎడిటర్, సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ కట్టా శేఖర్‌రెడ్డి మాతృమూర్తి జానమ్మ (94) ఆదివారం మృతిచెందారు. మాడ్గులపల్లి మండలం మర్రిగూడెంలో ఆమె భౌతికకాయాన్ని మాజీ మంత్రి జి. జగదీశ్‌రెడ్డి, నల్లగొండ జెడ్పీచైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి తదితరులు సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్**

**నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం**



కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు.సోమవారం ఆ పార్టీ మండల కమిటీ సమావేశం సీనియర్ నాయకులు తుమ్మల నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జహంగీర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా 6 హామీలను వెంటనే అమలు చేయాలని కోరినారు.గత పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక పోయారాన్నారు.ముఖ్యంగా చదువుకున్న వారికి ఉద్యోగాలు ఇస్తామని, డబల్ బెడ్ రూమ్లు ఇస్తామని,ఖాళీగా ఉన్న 1,50,000 ఖాళీ పోస్టులు భర్తీ చేస్తామని, గిరిజనులు,మైనార్టీలకు రిజర్వేషన్ అమలు చేస్తామని,ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని అనేక హామీలు ఇచ్చిందన్నారు.దళితబంధు, బీసీబంధు లాంటి పథకాలు అమలు చేసిన వారి కార్యకర్తలకే ఇచ్చారన్నారు. గృహలక్ష్మీ పథకం పేరుతో నియోజకవర్గంలో 3500 ఇండ్లు వాళ్ళ జెండాలు మోసిన వాళ్లకే పట్టాలిచ్చారన్నారు.పదేండ్ల నుండి రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగిందన్నారు. కార్మికులకు రైతులకు ఉద్యోగ వర్గాలకు కనీసము నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా పోయిందన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో ధర్నాచౌక్‌గా ఉన్న ఇందిరాపార్కును ధర్నా చేయకుండా నిషేధం విధిస్తే ఢిల్లీలో జంతర్‌మంతర్ దగ్గర ధర్నా చేసి నిషేధాన్ని ఎత్తించడం కోసం పోరాటం చేయాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి, మండల కార్యదర్శి దోడయాదిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీనివాసచారి, మండల కమిటీ సభ్యులు ఉప్పలపల్లి బాలకృష్ణ, చింతకాయలనర్సింహా, కేశిరెడ్డి యాదవరెడ్డి, చాడ నర్సింహ, బొమ్మగోని శంకరయ్య, గుండు లింగస్వామి, గంగాదేవి భిక్షపతి, చింతకాయల అంజయ్య, బొడ్డుపల్లి లాలయ్య, సుదర్శనాచారి తదితరులు పాల్గొన్నారు.

## మనస్తాపంతో వ్యక్తి మృతి

**నవతెలంగాణ-నాగార్జునసాగర్**



పోస్టల్‌లో దాచుకున్న డబ్బు పోవడంతో మనస్తాపానికి గురై వ్యక్తి చనిపోయిన ఘటన నాగార్జునసాగర్‌లో శనివారం చోటుచేసుకుంది. నాగార్జునసాగర్ పైలాన్ కాలానికి లోని పోస్ట్ అఫిస్ లో దాచుకున్న 5లక్షల రూపాయల డబ్బును సబ్ పోస్ట్ మాస్టర్ మాయం చేయడంతో పైలాన్ కాలానికి చెందిన గుండా మల్లికార్జున (70) తీవ్ర మనస్తాపానికి గురై శనివారం రాత్రి గుండెపోటుతో మరణించినట్టుగా కుటుంబ సభ్యులు తెలిపారు.

## క్రైస్తవులకు దుస్తులు పంపిణీ

**నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్**

తెలంగాణ ప్రభుత్వం క్రైస్తవులకు అందించిన దుస్తులను ఆదివారం మండలంలోని హౌస్ ఫర్ ప్రేయర్ చర్చిలో పేద క్రైస్తవులకు దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పాస్టర్ హన్యానాయక్, రమాబాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత

**నవతెలంగాణ-నాంపల్లి**

మండలంలోని గట్లమల్లేపల్లి గ్రామానికి చెందిన సుదనబోయిన దశరథ వారం రోజుల క్రితం అకస్మాత్తుగా మరణించడం జరిగింది. బెంగళూరులో నివాసం ఉంటున్న గట్ల మల్లేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఏశమోని శీను దశరథ కుటుంబ పరిస్థితి తెలుసుకొని ఆదివారం దశరథ కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గట్ల మల్లేపల్లి ఉప సర్పంచ్ మల్లేపల్లి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ, గ్రామ శాఖ అధ్యక్షుడు మట్టి పెళ్లి యాదయ్య, సుదనబోయిన శ్రీను, రెడ్డి మాల రాములు, పెద్దిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఊట్కూర్ లింగారెడ్డి, ఇరిగి బాలు పాల్గొన్నారు.

## దుప్పట్లు పంపిణీ

**నవతెలంగాణ-డిండి**

మండలం ఖానాపూర్ గ్రామంలో ఆదివారం లయన్స్ క్లబ్ నల్గొండ ఆఫ్ స్టార్స్ వారు స్థానిక సర్పంచ్ తిప్పర్తి విజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ నల్గొండ ఆఫ్ స్టోర్స్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాస్, ట్రెజరర్ లయన్ తుమ్ములూరు మురళీధర్ రెడ్డి, లయన్ శ్రీనివాస్ రెడ్డి గ్రామ ప్రజలు తిప్పర్తి రాంరెడ్డి, బుచ్చిరెడ్డి, లచ్చయ్య, శ్రవణ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఐలయ్యను కలిసిన పలువురు ప్రముఖులు

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

ఆలేరు పట్టణ మండలానికి చెందిన పలువురు ప్రముఖులు ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు.మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన కురుమ సంఘం నాయకులు బండ వీర మల్లయ్య ఆధ్వర్యంలో, పట్టణంలోని ముస్లిం నూతన కమిటీ సభ్యులు, కౌన్సిలర్ గుత్తా శమంతారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు, ఆలేరు ముస్లిం కమిటీ నూతనంగా ఎన్నుకోబడ్డ సందర్భంగా కమిటీ సభ్యులు, రాజపేటకు చెందిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు నమిలే మహేందర్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడిగ పెంటయ్య, ఇంజ నరేష్, యూట్యూబ్ ఫేమ్ గోదావరి మర్యాదపూర్వకంగా కలుసుకొని గజమాలతో సన్మానించారు. బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల అనితకు నివాసంలో శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జైనుదిన్, ఉట్కూరి సురేష్, మల్లెల శ్రీకాంత్, ఆంజనేయులు, కర్రే అజయ్, మలగా సాయిలు, ఒగ్గు వీరస్వామి, ఒగ్గు బాలరాజు, ఒగ్గు సోమరాజు, ఐల కొమురయ్య, ఒగ్గు సంపత్, ఒగ్గు మల్లేష్, కాన్రాజు శివ, ముస్లిం మైనార్టీ నూతన కమిటీ అధ్యక్షులు ఎండి అజ్మత్, సభ్యులు ఎమ్‌డి గౌస్, ఎమ్డి రఫీ, ఎండీ మాకబుల్, ఎండీ బద్రుదిన్, ఎండీ మహాబాద్ బాయ్,అజంసాద్, ఎండీ హలీం,ఎండీ ఖలీల్, ఎండీ సలీం, మాల సంఘం నాయకులు, రామ్‌చందర్, వేణు, చింతల నాగరాజ్, మద్దెల కుమార్, సుదర్శన్, బొప్పిడి యాదగిరి పాల్గొన్నారు.

## విశ్వకర్మను సద్వినియోగం చేసుకోవాలి

**నవతెంగాణ-నకిరేకల్**

ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు పసుల సైదులు కోరారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విశ్వకర్మ యోజన పథకం మొదటి దశలో రూ.13 వేల కోట్ల బడ్జెట్ ను ప్రవేశ పెట్టి చేతి వృత్తిదారులకు అండగా నిలుస్తున్నారని, ఈ పథకాన్ని చేతివృత్తిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని చేతివృత్తుల వారికి ఈ పథకం వర్తిస్తుందని, మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## సచివాలయ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్

**నవతెలంగాణ-భువనగిరిరూరల్**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి తెలంగాణ సచివాలయంలో కలెక్టర్లతో సమావేశమైన సందర్భంగా ఆదివారం కలెక్టర్ హనుమంతు కే జెండగే, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డిలు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**



ఆలేరు పట్టణంలో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రజల యొక్క మౌలిక అవసరాలు, ఇండ్లు, ఇళ్ల స్థలాలు, పెన్షన్లు అందించాలని కోరారు.ఆలేరు పట్టణంలోని బీడీ కార్మికులకు, ఎలాంటి షరతులు లేకుండా జీవనభృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.దశాబ్దాలుగా బీడీలు చుట్టే పేద కుటుంబాలను ఆదుకోవాలని ఐలయ్యకి వివరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆపార్టీ పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, సీఐటీయు నాయకులు మొరగాడి రమేష్, డివైఎఫ్ఐ నాయకులు చేన్న రాజేష్ తదితరులు ఉన్నారు.

## గిరిజన ప్రజలకు సమాచార హక్కు చట్టంపై అవగాహన

**నవతెలంగాణ-పెద్దవూర**



నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి మండలం నెల్లికలు, ఎర్ర చెరువు తండాలోని గిరిజన ప్రజలకు చట్టాలపై ఆదివారం ప్రజావేదుల న్యాయ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కన్నెకంటి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కుచట్టం అని అన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించుకొని, ప్రభుత్వ పనులపై సమచారాన్ని పొందవచ్చని అన్నారు. దీని ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సహాయపౌర సమాచార అధికారి, పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లను, ప్రజలకు కనిపించే విధంగా బోర్డుమీద స్పష్టంగా రాసి ఉంచాలన్నారు. సమాచార హక్కు చట్టంలో మొత్తం 6 అధ్యాయాలు, 31సెక్షన్లు ఉన్నాయని తెలిపారు. సమాచార హక్కు భారత ప్రభుత్వం 12అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కుచట్టం అమలులోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జి.శివ శంకర్, రామారావు, సీనియర్ మోస్ట్ జర్నలిస్ట్ శ్రీనివాస్ రెడ్డి, బద్రి, శివరాం ప్రసాద్, శ్రీనివాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## దైదరవీందర్ పరామర్శ

**నవతెలంగాణ-నకిరేకల్**

అనారోగ్యంతో బాధపడుతున్న నకిరేకల్ మండలం మర్రూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు నర్సింగ్ శేఖర్ ను ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పరామర్శించారు. ఆయన వెంట నాయకులు ఎండి. యూసుఫ్, గాదె చంద్రయ్య, చనగాని రాజశేఖర్, వంటెపాక సతీష్ తదితరులు ఉన్నారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ



బంగారం, నగదు అపహరణ

**నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్**

తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చొరబడి బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లిన సంఘటన శనివారం మండలంలోని శ్రీనివాస్‌నగర్‌లో చోటు చేసుకుంది. బాధితులు, రూరల్ ఎస్ఐ నరసింహులు తెలిపిన వివరాల ప్రకారం మండంలోని శ్రీనివాస్‌నగర్‌కు చెందిన చిలుకూరి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఈనెల 18 హైద్రాబాద్‌లో ఉం టున్న తన కొడుకుకు డెంగ్యూ జ్వరం వచ్చిందని తెలియగానే వెంకటేశ్వర్లు, అతని భార్య ఇద్దరు కలిసి హైద్రాబాద్‌కు వెళ్లారు. కాగా ఆదివారం ఇంటి ఎదురుగా నివాసం ఉండే వ్యక్తి తనకు ఫోన్ చేసి ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయని చెప్పడంతో హుటాహుటిన వారు ఇంటికి వచ్చి చూడగా ఎవరో గుర్తు తెలియని దుండగులు ఇంటి తాళం పగులగొట్టి బెడ్‌రూమ్‌లోని కబోర్డు, బీరువా తాళాలను పగులగొట్టి అందులోని సుమారు 20తులాల బంగారు ఆభరణాలతో పాటు కొంత నగదును అహపరించినట్లు గుర్తించారు. ఈమేరకు బాదితుడు చిలుకూరి వెంకటేశ్వర్లు ఈనెల 23న రాత్రి సమయంలో తన ఇంట్లో దొంగలు పడి బంగారు ఆభరణాలు, నగదు దోచుకెళ్లినట్లు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో డీఎస్పీ వెంకటగిరి క్లూజ్ టీంతో సంఘటన స్థలానికి చేరుకోని ఆధారాలు సేకరించారు.



## ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజం

**నవతెలంగాణ-చండూరు**

ప్రజాస్వామ్యంలో ఓటమి గెలుపు సహజం అని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం చండూరులో భవాని ఫంక్షన్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు సమావేశానికి హాజరైన మాట్లాడారు అగ్ర పార్టీలో ఉన్న అధికార పార్టీకి మునుగోడు నియోజక అభివృద్ధి విషయంలో బిఆర్ఎస్ పార్టీ తరఫునుండి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.గతములో అధికారం లేనందున రాజీనామా చేసిన ప్రస్తుత ఎమ్మెల్యే ప్రభుత్వ ఏర్పాటు ఉండడంతో అభివృద్ధిని పరుగులు పెట్టించాలని అన్నారు. ఈ కార్యకమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి , చండూరు జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న ,చండూరు మున్సిపాలిటీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, రైతు సేవా సాకార సంఘం చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ కోడి సుష్మ వెంకన్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుర్రం మాధవి వెంకట్ రెడ్డి, చండూరు మున్సిపాలిటీ కౌన్సిలర్లు, చండూరు మండల ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ వార్డు అధ్యక్షులు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంచి ఫలితాలకు మారుపేరు ఎస్ఆర్ కళాశాల



● ఆలేరు 15వ వార్షికోత్సవం వేడుకలు

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

ఎస్ఆర్ కళాశాల యాదాద్రి భువనగిరి జిల్లాలోని మంచి ఫలితాలకు మారుపేరని ఇందిరా ప్రియదర్శిని అవార్డు గ్రహీత తిరునగరి శ్రీనివాస్ అన్నారు. ఆలేరు పట్టణంలో ఎస్ఆర్ జూనియర్ కళాశాల 15వ వార్షికోత్సవ వేడుకలు లక్ష్మీ గార్డెన్‌లో అంగరంగ వైభవంగా విద్యార్థుల సమక్షంలో కళాశాల అధ్యాపక బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణ్ నాయక్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ పరీక్షలకు తక్కువ సమయం ఉన్నదని విద్యార్థులు ఇష్టంతో చదివి మంచి మార్కులు సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. స్వామి వివేకానందను నిజమైన హీరోగా భావించి, వారు అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులను కోరారు. ఎస్ఆర్ జూనియర్ కళాశాల మంచి ఫలితాలకు మారుపేరని ఇక్కడ అనేకమంది విద్యార్థులు కానిస్టేబుల్‌గా, సాఫ్‌వేర్లుగా, ప్రభుత్వ ఉద్యోగులుగా తయారు చేసే కర్మాగారం అన్నారు. ప్రధాన వక్తగా విచ్చేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్వామి వివేకానంద సేవా సమితి కార్యదర్శి బేతి కన్నయ్య మాట్లాడుతూ దేశంకోసం, సమాజం కోసం, ధర్మం కోసం కష్టపడి ప్రతి ఒక్కరు దేశ ప్రఖ్యాతిని ప్రపంచ దేశాలకి చాటాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ మరియు కరస్పాండెంట్ కమటం రమేష్ మాట్లాడుతూ 15 ఏండ్లుగా ఎస్ఆర్ జూనియర్ కళాశాల వేలాది మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి చేరుతుందన్నారు. ఈ సంవత్సరం విద్యార్థులు వాళ్ళ మాదిరిగా చదివి కళాశాలకు మంచి గుర్తింపు తేవాలని రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహ్వానితులను అలహరించాయి. ఆహ్వానితులను అధ్యాపకబృందం శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సింగం అనిల్‌కుమార్, ఆంజనేయులు, భోగ పాండురంగం, ఆలేటి సత్యనారాయణ, అనురాధ, రాజేశ్వరి, కల్పన, సహజ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.